MN 5 PAGE-GNT:MN 5 PAGE-GNT 01/01/2001 11:38 Page 1






# కనబడుటలేదు

మా తండ్రి గారైన అమరా వెంకటరత్నం గారు వయుసు 81సం॥ 12-02-2026 తేది ఉదయం 11:00గంటల నుండి కనుబడుట లేదు. ఇయన ఆచూకి ఏవరికైన తెలిసిన యడల ఈ క్రింది అడ్రస్సునకు తెలియ పరచగలరు.

అమరా వెంకటరత్నం
పొన్నూరు,గుంటూరుజిల్లా..

**అమరా నారాయణరావు**
24-11-13 బ్రాహ్మణ బజార్. ఫోన్: 9553332166.


గుంటూరు వార్త

## మంగళగిరి శివాలయ రథానికి

# నూతన శోభ

### మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో పునరుద్ధరణ

**మంగళగిరి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** మంగళగిరిలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంకు చెందిన పురాతన చిన్న రథం మంత్రి నారా లోకేష్ సొంత



నిధులు రూ.25 లక్షలు వెచ్చించి పునరుద్ధరించారు. ఏళ్ల తరబడి మరమ్మతులు లేక ఊగిసలాడుతున్న ఈ చిన్నరథంపై స్వామివారి ఊరేగింపులు నిర్వహించేవారు. భక్తులు పలుమార్లు చిన్న రథం దుస్థితిపై ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే..ఈ నేపథ్యంలో మంత్రి లోకేష్ ప్రత్యేక దృష్టి సారించి చిన్న రథానికి సమగ్ర మరమ్మతులు చేయించి, కొత్తగా అలంకార రంగులు వేయించి శోభాయమానంగా తీర్చిదిద్దించారు. పునరుద్ధరించబడిన రథం ఈ ఏడాది బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి గ్రామోత్సవానికి వినియోగించబడింది. రథం నూతన రూపంలో దర్శనమివ్వడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.దేవస్థానం చరిత్రాత్మక ప్రాధాన్యతను కాపాడుతూ భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని చేపట్టిన ఈ చర్యపై స్థానికులు మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కృష్ణా రైట్ కెనాల్‌కు

# కొరవడిన రక్షణ

### -మోటార్లతో సాగునీటి చౌర్యం
### -కాల్వ కట్టపై పెరుగుతున్న ఆక్రమణలు

**రేపల్లె-ప్రభాతవార్త**

బ్రిటీష్ సాంకేతిక నిపుణులతో రూపుదిద్దుకున్న డెల్టా కాల్వలతో ప్రజల జీవనవిధానంలో మార్పులు సంతరించుకున్నాయి.150 సంవత్సరాల క్రితం విజయవాడ ప్రకాశం బ్యారేజీ నిర్మాణానికి కారకులైన సర్ ఆర్ధర్ కాటన్ ప్రణాళికతో ఏడు కాల్వల ద్వారా 13.2 లక్షల ఎకరాల ఆయకట్టు ప్రాంతానికి నీరు అందే పరిస్థితి ఏర్పడింది.కాలగమనంలో సాగునీటి కాల్వల కట్టలు బలహీనంగా ఉన్నాయి.కట్టలకు శాశ్వత రివిట్‌మెంట్ పనులు చేపట్టని కారణంగా నీటి ఉధృతి పెరిగిన సందర్భాలలో కట్టలు కోతకు గురవుతున్నాయి.కాల్వకట్టలు బలహీనపడిన ప్రాంతంలో ఇసుక నింపిన గోతాలను పేర్చి నీరు పక్కదారి మళ్ళకుండా అధికారులు చేతులు దులుపుకుంటున్నారు.కాల్వ కట్టలు ఆక్రమణలకు గురవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.కాల్వల కట్టలపైనే వాణిజ్య కార్యకలాపాలు కొనసాగిస్తూ రహదారి మార్జిన్లను కబళించేస్తునా న్నరు.భట్టిప్రోలు మండలంలోనివెల్లటూరు,పెదపులివర్రు,ఓలేరు,రేపల్లె మండలంలోని



పెనుమూడి,మైనేనివారిపాలెం, చాట్రగడ్డ,మోర్తోట, సముద్రంలో కృష్ణా రైట్ కెనాల్ కలిసిపోయేవరకు కాల్వ కట్ట ఆక్రమణలకు గురైంది.ఈ ప్రాంతంలోనే కాకుండా ప్రధాన కాల్వ ప్రారంభమై ఉప కాల్వలుగా ముందుకు సాగిన ప్రాంతాలలో జనసంచారం కలిగిన చోట్ల ఆక్రమణలకు గురికావడం గమనార్హం. ఆక్రమణలను పూర్తిస్థాయిలో తొలగించి కాల్వ కట్టలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉంది.

**సమస్యలతో కృష్ణా రైట్ కెనాల్ సతమతం..**

కృష్ణానదీ పరీవాహక ప్రాంతాన్ని కృష్ణా పశ్చిమ డెల్టా అంటారు.విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద నది కుడి ఒడ్డు నుండి ప్రారంభమయ్యే ప్రధాన కాల్వ ద్వారా దిగువకు కృష్ణా నది నీరు ప్రవహిస్తోంది.ఈ ప్రధాన కాల్వ 20 కి.మీ దూరం ప్రయాణించి దుగ్గిరాల వద్దకు చేరే సరికి ఆరు కాల్వలుగా చీలి పశ్చిమ డెల్టా ప్రాంతానికి సాగినీటిని అందిస్తున్నాయి.హైలెవల్ ఛానల్,తూర్పు కాల్వ,నిజాంపట్నం కాల్వ,పశ్చిమ కాల్వ,కృష్ణా పశ్చిమ బ్యాంకు కెనాల్,కొమ్మమూరు కాల్వలు సాగునీటి సరఫరా కోసం ఆవిర్భవించాయి.ఈ ప్రధాన కాల్వ దుగ్గిరాలకు చేరక ముందే రేవేంద్రపాడు వద్ద కృష్ణా రైట్ కెనాల్ చీలింది.కృష్ణానదికి సమాంతరంగా ముందుకు సాగుతూ వల్లభాపురం,ఈపూరు, కొల్లూరు,దోనేపూడి, వెల్లటూరు,పెనుమూడి,రుద్రవరం,మోర్తోట,చోడాయపాలెం,పిరాట్లంక,రాజుకాల్వ,లంకెవానిదిబ ్బ మీదుగా దిగువకు ప్రయాణించి బంగాళాఖాతంలో కలుస్తోంది. కృష్ణా కుడి కాల్వకట్ట వెంట రహదారి మార్గం ఉన్నందున కట్ట కుంగి రహదారి కోతకు గురికాకుండా ఉండాలంటే రివిట్‌మెంట్ పనులు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.వెల్లటూరు-పెనుమూడి రహదారి మార్గంలో కృష్ణా కుడి కెనాల్ కరకట్ట కోతకు గురైంది.కరకట్ట ఎత్తులేకపోవడంతో పాటు పటిష్టవంతంగా లేనందున రహదారి వాహనాలు అదుపుతప్పితే కాల్వలోకి దారిదీసి ప్రమాదాలు జరిగేందుకు అవకాశాలు ఉన్నాయని ప్రజలు భయపడుతున్నారు.కృష్ణా నీటిని దాహార్తి తీర్చుకునేందుకు మున్సిపల్,పంచాయతీల చెరువులకు మళ్ళిస్తున్నారు.అలాగే వ్యవసాయ రంగానికి నీటిని వినియోగిస్తున్నారు.కృష్ణా కుడి కెనాల్ మధ్యలో మేటలు వేస్తోంది.కుడి కాల్వకు రెండువైపులా కట్టలు సవ్యంగా లేనందున ముళ్ళచెట్లు పెరిగిపోతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా కృష్టా రైట్ కెనాల్‌లో కొందరు సాగునీటి చౌర్యానికి పాల్పడుతుంటే అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. వెల్లటూరులోని నీటి పారుదల శాఖ కార్యాలయానికి సమీపంలోనే ఇంజను మోటార్లను వినియోగించి నీటిని చౌర్యం చేస్తున్నారు.ఈ విధంగా రైట్ బ్యాంక్ కెనాల్ కొనసాగినంత దూరంలో పలు చోట్ల నీటి చౌర్యానికి సంబంధించిన మోటార్లు దర్శనమిస్తూనే ఉన్నాయి.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత నీటిపారుదల శాఖ అధికారులపై ఉందని ప్రజలు గుర్తుచేస్తున్నారు.



## అంగరంగ వైభవముగా
## శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి స్వామి వార్ల

# తెప్పోత్సవము

**గుంటూరు వెస్ట్, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవ స్థానములో శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవములో భాగముగా బుధవారం శ్రీ భ్రమరాంబ అమ్మవారిని విశేష ఆలంకారంలో భక్తులు దర్శించుకున్నారు. ఉదయం గం. 5.00



లకు సుప్రభాతసేవ, మహా హారతులతో మొదలై శ్రీ స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు జరిగాయి. అనంతరము పూర్ణాహుతి, వసంతోత్సవము,



త్రిశూల స్నానము, రాత్రి గం.10.30కి ధ్వజావరోహణము తదితర శైవాగమ క్రతువులు దేవస్థాన స్థానాచార్యులు, పొత్తూరి సాంబశివరావు, ప్రధాన అర్చకస్వామి పొత్తూరి లక్ష్మీ నారాయణ వరప్రసాదు పర్యవేక్షణలో నిర్వహిం చినారు. ఉదయం పెదకాకాని పుర వీధులలో ఆశ్వ వాహనముపై గ్రామోత్సవము మేళతాళ ములు నడుమ అత్యంత వైభవోపేతముగా జరిగింది. భక్తులు, పెదకాకాని గ్రామ ప్రజలు గ్రామొత్సవము నందు శ్రీ స్వామి, అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. సాయంత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల తెప్పోత్సవము ప్రత్యేక పూల అలంకరణతో ఏర్పాటు చేసిన హంస వాహనముపై దేవస్థాన ఉత్తర భాగమున గల తటాకము నందు అత్యంత వైభవోపేతముగా వివిధ శాఖల సహాకారముతో నిర్వహించినారు. తెప్పోత్సవము నందు ఆలయ అర్చకస్వాములు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరము శ్రీ స్వామి వారి ఉత్సవములను ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన తెప్పోత్సవ వేదికపైకి తీసుకు వచ్చి అత్యంత వేడుకుగా శ్రీ స్వామి, అమ్మవార్లను మేళతాళములు, వేదమంత్రాల నడుమ హంస వాహనముపై తెప్పోత్సవము నిర్వహించినారు. తెప్పోత్సవము నందు రెవిన్యూ, పోలీసుశాఖ, అగ్నిమాపకశాఖ, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్నొన్నారు. తెప్పోత్సవము నంధు సాంస్కృతిక కార్యక్రమములు శ్రీ ప్రణవం ఆర్ట్స్ అకాడమీ, విజయవాడ వారిచే కూచిపూడి నృత్యము, శ్రీ నాగరాజు కోలాటం భజన మండలి, కంకిపాడు వారిచే కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమములు ఏర్పాటు చేసినారు. భక్తులకు పులిహోర తదితర ప్రసాదములు భక్తులకు పంపిణీ చేసినట్లు ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమారు, పాలకమండలి ఛైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు, ధర్మకర్తలమండలి సభ్యులు తెలిపారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవములలో చివరిరోజు గురువారం శ్రీ భ్రమరాంబ అమ్మవారు పుష్పశయ్య అలంకారములో భక్తులను అనుగ్రహి స్తారని, ఉదయం సుప్రభాతసేవ, హారతులు, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, మహానివేదన, సాయంత్రం



గం.4.00 నుండి అర్చక మరియు వేదసదస్యము జరుగునని, అనంతరం పంచహారతులు, ద్వాదశ ప్రదిక్షణ ములు, పుష్పశయనోత్సవము, ఫలప్రదాన ములు, దంపతులకు తాంబూలములు, పవళింపు సేవలతో మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవములో పరిసమాప్తం ఆగునని ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమారు, పాలకమండలి ఛైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు, ధర్మకర్తలమండలి సభ్యులు తెలిపారు.

# మాజీ మంత్రి అంబటి రాంబాబుకు బెయిల్

### - పోలీసు కస్టడీకి కోర్టునో

**గుంటూరు లీగల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నం.8 /23 కేసులో మాజీ మంత్రి అంబటి రాంబాబుకు కోర్టులో ఊరట కలిగింది. రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్న రాంబాబుకు, గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఎం.కుముదిని బుధవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించబడిన "రంగోలి లక్కీ డ్రా" కార్యక్రమానికి సంబంధించి ఆర్థిక నేర ఆరోపణలపై పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసిన విషయం విదితమే. పిటి వారెంట్ పై రాంబాబును అరెస్టు చూపగా, కోర్టు 20 వేల పూచికత్తుపై రెండు సూరిటీలు సమర్పిం చాలని ఆదేశిస్తూ బెయిల్ మంజూరు చేసింది. విచారణలో పూర్తి సహకారం అందించాలని కోర్టు స్పష్టం చేసింది. కస్టడీకి ఇవ్వాలన్న పోలీసుల పిటిషన్ ను న్యాయమూర్తి కుముదుని డిస్మిస్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# 120 గ్రాముల గంజాయి స్వాధీనం

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి18,ప్రభాతవార్త:** లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐపీడీ కాలనీలో తనిఖీలు నిర్వహించిన టాస్క్ ఫోర్స్ బృందం, ఎస్పిసిఐ వన్ అందించిన సమాచారం మేరకు, టాస్క్ ఫోర్స్ సీఐ ఆదేశాల ప్రకారం బుధవారం చర్యలు చేపట్టింది.టాస్క్ ఫోర్స్ సిబ్బంది, సీఐ సెల్ సిబ్బంది, లాలాపేట ఎస్సై వెంకట్రావు,పోలీస్ సిబ్బంది సంయుక్తంగా తనిఖీలు జరిపారు. ఈ క్రమంలో, అక్కల వీర్లంకమ్మ



ఇంటిని పరిశీలించగా, ఆమె బెడ్‌రూమ్‌లో 120 గ్రాముల గంజాయి కనుగొనబడింది.పరిశీలనలో భాగంగా ఆమెను అడిగినపుడు, ఈ గంజాయిని తన మేనల్లుడు గుండి సాంబిరెడ్డి అనే వ్యక్తి అరకు ప్రాంతం నుండి తెప్పించి చిన్న చిన్న పొట్లాలుగా కట్టి తన ఇంట్లో ఉంచి, తెలిసినవారికి,విద్యార్థులకు అమ్ముతుంటాడని తెలిపింది. సాంబిరెడ్డి ప్రస్తుతం తాపీ పనులు చేస్తూ చెడు వ్యసనాలకు అలవాటు పడ్డాడని, పోలీసులు వస్తున్న సమాచారం తెలుసుకొని ఐపీడీ కాలనీ నుండి పారిపోయాడని తెలిసింది.పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకొని, లాలాపేట సీఐ ఆదేశాల మేరకు ఎస్సై వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## మిర్చి యార్డులో

# మాయలోడు

**గుంటూరు మిర్చి యార్డులో వ్యాపారుల నయా దందా..**

**మిర్చి ఎగుమతి పేరుతో డబ్బులు ఇవ్వకుండా దగా..**

**-ఎగుమతి పేరుతో ఓ వ్యాపారికి రాంసింగ్ అనే వ్యక్తి టోకరా..**

**నల్లపాడు ఠాణాలో పంచాయతీ .. కేసు నమోదు..**

**గుంటూరు మిర్చి యార్డులో కొందరు వ్యాపారుల మోసాలు పరాకాష్టకు చేరాయి. జీరో బిజినెస్,అధిక కమీషన్.. ఈ నామ్ బిడ్డింగ్ , వేమెన్ బిల్లులు లేకుండా, కటింగ్ వ్యాపారం వంటి మోసాలు మిర్చి యార్డులో తరచూ జరుగుతుంటాయి. అయితే ఎగుమతి పేరుతో ఓ మిర్చి ఎక్స్ పోర్టర్ మరో వ్యాపారికి టోకరా వేసిన ఘటన మిర్చియార్డులో చర్చనీయాం శంగా మారింది. గత కొంతకాలంగా మిర్చి ఎగుమతి పేరుతో రాంసింగ్ అనే వ్యక్తి తన అనుచరులతో భారీగా మోసాలకు పాల్పడుతూ రూ. కోట్లకు పడగెత్తినట్లు తెలిసింది. ఫిర్యాదులపై పోలీసులు కేసులు నమోదు చేస్తే పైరవీలతో పంచాయతీలు చేసుకుంటే దర్జాగా తప్పించుకుంటున్నాడని చెబుతున్నారు.**

**గుంటూరు వ్యవసాయం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** గుంటూరు మిర్చి యార్డులో కొందరు వ్యాపారుల మోసాలు కొత్త పుంతలు తొక్కుతోంది. మిర్చి సీజన్ ప్రారంభం కావడంతో వ్యాపారుల ముసుగులో కొందరు దళారులు రంగ ప్రవేశం చేశారు. రాజస్థాన్ కు చెందిన రాంసింగ్ అనే వ్యక్తి రామ్ సింగ్ ట్రేడర్స్ పేరుతో మిర్చి వ్యాపారం చేస్తున్నాడు.కొంతమంది అనుచరులను ముఠాగా ఏర్పర్చుకొని చిరు వ్యాపారులు, రైతులను ఏ మారుస్తూ నయా దందాకు తెరతీశాడు. ఎగుమతి పేరుతో డబ్బులు చెల్లించకుండా దిగుమతి వ్యాపారుల నుండి మిర్చి కొనుగోలు చేసి తిరిగి అదే మిర్చిని మార్కెట్ యార్డులో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాడు. తనకు జరిగిన మోసంపై




మార్కాపురం జిల్లాకు చెందిన ఓ వ్యాపారి నల్లపాడు పోలీసులను ఆశ్రయించడంతో రాంసింగ్ ముఠా బాగోతం బట్టబయలైంది.

**చెన్నైకు ఎగుమతి పేరుతో మస్కా..**

రాం సింగ్ ,అతని అనుచరులు ఓ వ్యాపారి నుండి మిర్చీని కొనుగోలు చేశారు. చెన్నైలోని కంపెనీకి ఎగుమతి చేస్తున్నామని.. మిర్చి లోడు చెన్నై చేరాక కొనుగోలు చేసిన ధర మొత్తంలో సగం సొమ్ము, మరో ఐదు రోజుల్లో మిగిలిన సగం సొమ్మును చెల్లిస్తామని నమ్మబలికారు. అయితే చెన్నై చేరిన మిర్చి లోడును రాంసింగ్ ముఠా తిరిగి గుంటూరుకు తీసుకు వచ్చి మరో ఎగుమతి దారునికి అమ్మి సొమ్ము చేసుకునే క్రమంలో నల్లపాడు పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో వ్యాపారి అప్రమత్తతో వ్యవహరించడంతో తన మిర్చి లోడును కాపాడుకోగలిగాడు.

**పోలీస్ స్టేషన్ కు చేరిన పంచాయతీ..**

రాంసింగ్ , అతని అనుచరులు చేసిన మోసం పై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ విషయం తెలిసిన రాం సింగ్ బాధిత వ్యాపారులు అనేక మంది పోలీస్ స్టేషన్ చేరుకొని జరిగిన మోసం గురించి ఆరా తీశారు. ఈ క్రమంలో ఎగుమతి పేరుతో రాం సింగ్ అనేక మందిని మోసం చేసినట్లు తెలిసింది. బాధితులు తమ సొమ్ము కోసం పట్టుబట్టడంతో పోలీసులు పంచాయతీ చేస్తున్నట్లు సమాచారం.



**శృతిమించిన రాంసింగ్ మోసాలు..**

గుంటూరు మిర్చి యార్డులో బిల్టి పేరుతో రామ్ సింగ్ , అతని అనుచరులు అనేక మోసాలకు పాల్పడినట్లు సమాచారం. ఈ నామ్ బిడ్డింగ్ , వే మెన్ స్లిప్పులు లేకుండా మిర్చి వ్యాపారం చేస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుత సమాచారం ప్రకారం 20 లారీలకు పైగా మిర్చి సరుకును ఎగుమతి పేరుతో మోసాలకు పాల్పడ్డాడని మిర్చి యార్డులో టాక్. ఈ అక్రమ సంపాదనను గుట్టుచప్పుడు కాకుండ తన సొంత రాష్ట్రమైన రాజస్థాన్ కు తరలించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నట్లు చెబుతున్నారు. ఈ క్రమంలోనే రామ్ సింగ్ గత 15 రోజుల క్రితం జైపూర్ లో ఓ భారీ భవనం కొనుగోలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే మిర్చి యార్డులో రాం సింగ్ మోసాలు షరా మాములుగా మారాయని.. పోలీసు ఉన్నతాధికారులు ఇటువంటి మోసాల పై దృష్టి సారించి బాధితులకు న్యాయం చేయాలని పలువురు మిర్చి వ్యాపారులు కోరుకుంటున్నారు.

## టిడ్కో గృహాలు

# లబ్ధిదారులకు అందిస్తాం : జిల్లా కలెక్టర్

**తెనాలి టౌన్, ఫిబ్రవరి18,(ప్రభాతవార్త):** టిడ్కోగృహాలు త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా పేర్కొన్నారు.బుధవారం పట్టణంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ స్థానిక పూలే కాలనీ సందర్శించి అక్కడి



మురికినీటి శుద్ధి ప్లాంటు(ఎస్టీపి)ను పరిశీలించారు.ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన మురుగుకాలువల్లోని మురుగునీటిని శుద్ధి చేసే విధానం అధికారులు ఆమెకు వివరించారు.దీనివల్ల రాబోయే రోజుల్లో భవిష్యత్తు నీటి అవసరాలకు మురుగునీటి శుద్ధి ప్లాంటు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు వివరించారు.అనంతరం అక్కడి టిడ్కో ఇళ్లను పరిశీలించిన ఆమె త్వరితగతిన,టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని ప్రభుత్వ పరంగా గట్టికృషి చేస్తున్నామని,త్వరలోనే వాటిని అందజేస్తామని ఆమె పేర్కొన్నారు. అనంతరం బుర్రిపాలెం రోడ్డులోని మున్సిపల్ డంపింగ్ యార్డును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుర్రిపాలెం లో అర్బన్ హౌసింగ్ లేఅవుట్ ను పరిశీలించామని 2880 గృహాలను నిర్మించాల్సి ఉందని వాటిని త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కెవి.గోపాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు,అసిస్టెంట్ సిటీ ప్లానర్ వాణి ఇతర ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


EOI నోటీసు నెం.03/2025-26 — సత్తెనపల్లి పురపాలక సంఘ కార్యాలయము,

తేది.18.02.2026.

**ఆసక్తి వ్యక్తీకరణ నోటీసు (EOI )**

సత్తెనపల్లి పురపాలక సంఘమునకు 16వ ఆర్థిక సంఘ నిధుల క్రింద మంజూరు కాబడిన రూ.5.00 కోట్ల అంచనా విలువ కలిగిన ఆదిది డ్రెయిన్లు, వెట్ మిక్స్ రోడ్లు, వర్షపు నీటి కాలువలు మరియు తీగి రోడ్లు నిర్మాణ పనులకు పూర్తి అంచనాలు, ప్లానులు, డిజైన్స్‌తో కూడిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలు (డీపీఆర్) తయారు చేసి ఇచ్చుటకు ఆసక్తి వ్యక్తీకరణ (ఈవోఐ) తెలుపవలసినదిగా అర్హత కలిగిన సాంకేతిక సంస్థల (కన్సల్టెన్సీ) వారి నుండి సీల్డు కొటేషన్లు కోరడమైనది. సదరు **సీల్డు కొటేషన్లు 23.02.2026 తారీఖున సాయంత్రం గం.4.00 లోపు** పురపాలకసంఘ కార్యాలయము నందు అందజేయవలెను. ఇంకనూ ఏవైనా సాంకేతిక అంశముల కొరకు పురపాలకసంఘ కార్యాలయములోని ఇంజనీరింగ్ విభాగము నందు సంప్రదించగలరు.

సం/- కమీషనరు, సత్తెనపల్లి పురపాలక సంఘము

# విద్యుత్ విజిలెన్స్ అధికారుల తనిఖీ

## రూ. 5.46 లక్షల అపరాధ రుసుం విధింపు

నరసరావుపేట ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :: విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు, పల్నాడు జిల్లా ఆపరేషన్ విభాగ పర్యవేక్షక ఇంజనీర్ డాక్టర్ పి విజయ్ కుమార్ సంయుక్త ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు బుధవారం నిర్వహించారు. వివరాలను విజిలెన్స్ అధికారులు జి.సుందర్ బాబు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్.రాంబోట్లు తెలియజేశారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో తనిఖీలు జరిగాయి. మొత్తం 53 మంది అధికారులు, 150 మంది సిబ్బందితో బృందాలుగా ఏర్పడి 3263 సర్వీసులను తనిఖీ చేశారు. అనుమతించిన లోడు కంటే అదనంగా విద్యుత్తు వాడుతున్న 86 మందికి రూ 5.25 లక్షలు, తీసుకున్న కేటగిరీ కాకుండా ఇతర కేటగిరిలో విద్యుత్ వాడుకుంటున్నా ఐదుగురికి 21,000 రూపాయలు అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులు వారి విద్యుత్ మీటర్లకు తప్పనిసరిగా సీలు ఉండేటట్లు నిర్ధారించుకోవాలన్నారు. ఏ కారణం చేతైనా శీలు లేకపోతే తక్షణమే అధికారులకు దృష్టికి తీసుకొని రావాలని తెలియజేశారు. విద్యుత్ చౌర్యం జరిగితే కేసు నమోదు చేసి రిమైండ్ కు సైతం పంపడం జరుగుతుందన్నారు. ఆరు రెట్లు అదనంగా జరిమానా విధిస్తామన్నారు. విద్యుత్ చోర్యానికి సంబంధించి వివరాలను 9440812262,8639741050 ఫోన్ నెంబర్ కు వాట్సప్ ద్వారా తెలియజేయవచ్చన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. విజిలెన్స్ దాడులలో అధికారులు ఎస్ శ్రీనివాసరావు, జి.ఎల్ వి.ప్రసాద్ రావు, ఎన్. మల్లికార్జున ప్రసాద్, కే రవి కుమార్, షేక్. రఫీ, కె కోటేశ్వరరావు, ఎం.సతీష్ కుమార్, యు.శివ శంకర్, జె.దుర్గారావు, ఆపరేషన్ డీఈఈలు, ఏ.ఈ.ఈలు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ వద్ద వీఆర్యేల నిరసన

రొంపిచర్ల,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :: రెవిన్యూ శాఖలో దీర్ఘ కాలంగా తక్కువ వేతనంతో పని చేస్తూ ప్రజలతో మమేకం అవుతూ భూ సమస్యలు పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తున్న వీఆర్ఏల సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం నిరక్ష ్యం విడనాడాలని ఏపి గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బందగీ డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం నరసరావుపేట కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. బందగీ సాహెబ్ మాట్లాడుతూగ్రామంలో రైతుల భూ సమస్యల పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. పేరుకు పార్ట్ టైం కాగా సమయ పాలన లేకుండా రెవిన్యూ అధికారులు సమయ పాలన లేకుండా విధులు కేటాయిస్తున్నారని అన్నారు. రూ 6500/ గా ఉన్న వేతనాలను 2018 లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ 10,500/ లకు పెంచి డిఏ రూ 300/ ఇస్తే 2019 లో అధికారం లోకి వచ్చిన వైసిపి వేతనాలు పెంచకపోగా డిఏ ఉపసంహరించి రికవరీ చేశారని మండి పడ్డారు. కూటమి అధికారం లోకి వస్తే దీర్ఘ కాలంగా నెలకొన్న సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశించి నిరాశకు గురయ్యారని అన్నారు. ప్రస్తుతం నిబంధనలకు విరుద్ధంగా నైట్ వాచ్మెన్, అటెండర్, రీ సర్వే అంటూ అదనపు పని భారం పెంచారని టిఏ,డిఏ ల గురించి పట్టించుకోవడం లేదన్నారు. అదనపు పని భారానికి ఆర్థిక సమస్యలు తోడయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ డ్యూటీలను రద్దు చేసి, వాచ్మెన్లు, అటెండర్లు ఎక్కడైతే అవసరమో అక్కడ సీనియారిటీ ఉన్న విఆర్ఏలను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని డిమాండ్ చేశారు.అనంతరం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ లో డిఆర్ఓ నారదమునిని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరావు, సుబ్బారావు, ఆనంద్, రోశయ్య, కొండలు, అశోక్, పాపారావు, మునఫ్, సుందర్ రావ్, డేవిడ్, రాజు, తిరుపతిరావు, సాల్మన్ రాజు , ఏడుకొండలు జిల్లా వ్యాప్తంగా ఉన్న వీఆర్ఏ లు పాల్గొన్నారు.




# ఆర్థిక సంక్షోభం, సవాళ్లు ఉన్న పేదల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం

నరసరావుపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : రాష్ట్రంలో తీవ్రమైనటువంటి ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమ లక్ష ్యంగా 2026 27 బడ్జెట్ను ప్రవేశపెట్టారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమాన్ని అందించాలని రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించాలని ఏకైక లక్ష ్యంతో ముఖ్యమంత్రి ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర బడ్జెట్లో పాఠశాల విద్యకు అత్యధికంగా నిధులు కేటాయించడం జరిగిందని, విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధను ఇది తెలియజేస్తుందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు ఆరువేల కోట్లకు పైగా నిధులు కేటాయించడం ద్వారా సాగునీటి ప్రాజెక్టులు పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించింది అన్నారు. అదేవిధంగా రాష్ట్రానికి అవసరమైనటువంటి మౌలిక వసతులు రోడ్లు,ఎయిర్పోర్టులకు సైతం అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చి 13 వేల కోట్లకు పైగా నిధులను ప్రభుత్వం కేటాయించటం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. ముఖ్యంగా వెనకబడిన పల్నాడు ప్రాంతం వంటి జిల్లాలకు జలజీవన్ తో తాగునీటి సమస్యలు శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ చూపిందన్నారు. జలజీవన్ కు 4000 కోట్లు కేటాయించడం కరువు ప్రాంతాలలో త్రాగునీటి సమస్యలు పూర్తిగా తొలగిపోతాయన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ద్వారా 22 వేల కోట్లకు పైగా బడ్జెట్లో నిధులు కేటాయించడం ఎంతో సంతోషమన్నారు.రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి 6000 కోట్ల నిధులు కేటాయించి మరోసారి అమరావతి పట్ల తనకున్న నిబద్ధతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాటి చెప్పారని తెలియజేశారు. అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్టీఆర్ భరోసా కు 27 వేల కోట్లు, వైద్య ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతూ 19 వేల కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేటాయించారన్నారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి బడ్జెట్ను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య కృతజ్ఞతలు తెలిపారు.



# ఆధార్ కేంద్రాల్లో అధిక వసూళ్లు !

గురజాల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : మండల కేంద్రమైన గురజాలలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆధార్ సెంటర్లో అధిక వసూళ్లకు పాల్పడుతూ సామాన్య ప్రజలను దోపిడి చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, ధృవీకరణ పత్రాలు, అర్జీలు చేయాలంటే ప్రధానంగా ఆధార్ కార్డు ఖచ్చితంగా అవుతుంది. ఆధార్ సెంటర్కు వచ్చిన వినియోగదారుల నుంచి బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్, ఫోటో అప్డేట్, నూతన ఆధార్ కార్డు, జనన ధృవీకరణ పత్రాల కోసం ప్రతి దానికి ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. సుమారు రూ. 75 నుంచి రూ. 125 వరకు ప్రభుత్వం నిర్ణయించిన ధర ఉంటే, కొన్ని ఉచితంగా నమోదు చేయాల్సిన వాటికి కూడా సుమారు రూ.250కు పైగా వసూలు చేస్తున్నారు. గతంలో ఆధార్ సెంటర్పై ఎన్నో ఫిర్యాదులు అందినప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కొందరు వ్యక్తులు ఇదేమని ప్రశ్నించగా వారిపై దౌర్జన్యానికి దిగుతూ సరైన సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారు. మండలంలో ఒకే ఆధార్ సెంటర్ ఉండడంతో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




# నిదానంపాటి అమ్మవారి తిరునాళ్ల గోడపత్రికల ఆవిష్కరణ

మాచర్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: దుర్గి మండల పరిధిలోని అడిగొప్పల నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా వేలాదిగా తరలివస్తున్న భక్తుల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం తిరునాళ్లకు సంబంధించిన గోడ ప్రతులను, ఆహ్వాన పత్రికను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దఎత్తున తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వసతి, తాగునీరు వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఆదిశేషునాయుడు, ఆలయ ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# మై టీడీపీ యాప్ ప్రచార కరపత్రం ఆవిష్కరణ

మాచర్ల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త: స్థానిక 26వ వార్డులో మై టీడీపీ యాప్ ప్రచార కార్యక్రమంలో భాగంగా బ్యానర్, పోస్టర్ను టీడీపీ నాయకులు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా పార్లమెంటు కార్యదర్శి షేక్ జానీబాష మాట్లాడుతూ మై టీడీపీ యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల వివరాలు ప్రజలకు సులభంగా చేరవేయవచ్చని తెలిపారు. ప్రతి కార్యకర్త యాప్ను వినియోగించి ప్రజల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మాచర్ల టౌన్ మైనార్టీ అధ్యక్షులు షేక్ మొహిద్దీన్ మైనా మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో షేక్ రసూల్, కె.పార్వతి (వార్డు కన్వీనరు), షేక్ మస్తాన్వలి, షేక్ జాన్ అహ్మద్, షేక్ ముజికిర్ తదితరులు పాల్గొన్నారు.



పల్నాడు జిల్లా వార్త

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ కృతిక శుక్లా సమీక్ష

నరసరావుపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ::రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫిబ్రవరి 21 వ తేదీన వినుకొండ పట్టణంలో పర్యటించనున్న నేపథ్యంలో కలెక్టర్ కృతిక శుక్లా ఏర్పాట్ల పై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిచారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లోని తన కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్రభి కార్యక్రమంలో భాగంగా వినుకొండలోని ఎన్.ఎస్.పి గ్రౌండ్స్ లో ప్రజా వేదికను సర్వాంగ సుందరంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ వేదిక వద్ద ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన స్టాల్స్ను ఆకర్షణీయంగా ఏర్పాటు చేయాలని, అక్కడికి వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు కల్పించాలన్నారు. అధికారులందరూ క్షేత్రస్థాయిలో నిమగ్నమై పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఏరియా ఆసుపత్రుల కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసూన, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రీజినల్ అధికారిణి నజీరా బేగం, ఆసుపత్రి సూపరింటెండెంట్ దయానిధి, ఏపీ ఎం.ఎస్.ఐ.డి.సి అధికారి హనుమంతరావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం మైనార్టీల ఆస్తులను కాపాడండి

నరసరావుపేట క్రైమ్,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : : ముస్లిం మైనార్టీ ఆస్తులను కాపాడాలని కోరుతూ బుధవారం మండలంలోని ములకలూరు గ్రామంలో పార్టీలకు అతీతంగా నరసరావుపేట నియోజకవర్గానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మైనార్టీ నాయకులు షేక్ మీరావాలి, మాబు, షేక్.రఫీ, మన్నాన్ షరీఫ్, ఎంఐఎం నాయకులు మౌలాలి, మస్తాన్ వలి, కరీముల్లా మాట్లాడారు. పల్నాడు ప్రాంతంలో వెనుకబడిన ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం దివంగత మహానేత డాక్టర్ కోడెల శివప్రసాదరావు నాటి కేంద్ర మంత్రితో మాట్లాడి రూ. 9. 30 కోట్లను వెచ్చించి మైనార్టీల కోసం ఐటీఐ కళాశాలను నిర్మించడం జరిగిందన్నారు.100 మంది బాలికల కోసం వసతి గృహాన్ని నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు . ఐతే గత వైసీపీ ప్రభుత్వం మైనార్టీలను ఏ మాత్రం పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోని వచ్చిన తర్వాత తాము సీఎం చంద్రబాబును, మైనార్టీ శాఖ మంత్రిని కలిసి విషయం తెలియజేశామన్నారు. ఇంతలో జిల్లాకు చెందిన కొంతమంది అధికారులు కేంద్ర విద్యాలయం ఏర్పాటు కోసం తాత్కాలికంగా మైనార్టీల కోసం నిర్మించిన ఐటీఐ కళాశాలను కేటాయించడానికి పూనుకుంటున్నారని తెలిసిందన్నారు. ఇది ఎంత మాత్రం సమంజసం కాదంటూ రహదారిపై ధర్నా చేపట్టినట్టు పేర్కొన్నారు. కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల అవుతుందన్నారు., వెంటనే మైనార్టీ ఐటీఐ కళాశాలను ప్రారంభించాలని జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు విజ్ఞప్తి చేశామన్నారు. నాడు డాక్టర్ కోడెల శివ ప్రసాద్ రావు మైనార్టీల అభివృద్ధి కోసం పాటుపడితే, నేడు దాన్ని పట్టించుకోకపోవటం బాధాకరమన్నారు. నూతన విద్యా సంవత్సరం నుంచి ఐటీఐ క్లాసులు ప్రారంభించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కాసేపు పోలీసులతో వాగ్వివాదం చోటుచేసుకుంది. అనంతరం ఎంఆర్ఓ వేణుగోపాల్ వారికి సర్దిచెప్పాడంతో రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, వైసిపి, ఎంఐఎం పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.





# రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు 'కృష్ణవేణి' విద్యార్థిని ఎంపిక

నరసరావుపేట ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ::జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడాప్రాంగణంలో నిర్వహించిన అండర్ 19 విభాగంలో జిల్లా స్థాయి చెస్ పోటీలలో స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు చెందిన షేక్. చాందిని మంచి ప్రతిభ చూపారు. తమ విద్యార్థిని ప్రథమ స్థానంలో నిలిచిందని కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఈనెల 22, 23 తేదీలలో చిత్తూరు జిల్లా తిరుపతిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు పల్నాడు జిల్లా జట్టు తరుపున చాందిని ప్రాతినిధ్యం వహిస్తుందని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఈదర ఆదిబాబు బాబు చెప్పారు. ఈ సందర్భంగా చాందిని కళాశాల యాజమాన్యం అభినందించారు. తమ విద్యార్థులకు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించేందుకు అవసరమైన శిక్షణా ప్రోత్సాహం ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు వివరించారు.

# వితంతు మహిళపై మరిది అత్యాచారయత్నం

## ప్రాణహాని ఉందని పోలీసులను వేడుకొన్న బాధిత మహిళ

నరసరావుపేట క్రైమ్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : రొంపిచర్ల మండలం,అన్నవరం గ్రామంలో ఓ వితంతు మహిళపై మరిది అత్యాచార యత్నం చేసిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. ఆమె పై యాసిడ్ తో దాడి చేసేందుకు ప్రయత్నించగా తృటిలో ప్రాణాపాయం నుండి తప్పించుకోవడం జరిగిందని బాధితురాలు తెలిపారు. దీనికి సంబంధించి ఆమె పోలీసులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అన్నవరం గ్రామానికి చెందిన మేరీ అనే మహిళ భర్త సుమారు 16 నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. అప్పటి నుండి ఆమె తన పిల్లలతో కలిసి జీవిస్తున్నారు. ఈ క్రమంలో ఆమెకు వరుసకు మరిది అయిన శ్యామ్యూల్ అనే వ్యక్తి అత్యాచారం చేసేందుకు ప్రయత్నించారు. అత్యాచారం నుండి తప్పించుకున్న వితంతు మహిళపై మరిది యాసిడ్ తో దాడి చేసేందుకు ప్రయత్నించగా తృటిలో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు. అనంతరం ఆమె తన బంధువులతో కలిసి పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేశారు. గతంలో కూడా అనేక సార్లు తనపై అత్యాచారం చేసేందుకు ప్రయత్నించగా గ్రామ పెద్దలు దృష్టికి తనను క్షమించమని వేడుకొనగా క్షమించానని అన్నారు. అప్పటి నుండి అతను తన పై కక్ష పెంచుకుని తనను చెరపాలని ప్రయత్నించాడన్నా రు.ఆ వ్యక్తి నుండి తనకు ప్రాణహాని ఉందని, రక్షి ంచమని పోలీసులను వేడుకొన్నారు. బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# విద్యాహక్కు చట్టం ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

నూజెండ్ల,ఫిబ్రవరి18,ప్రభాతవార్త: మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో 2026,27 విద్యా సంవత్సరంలో ఉచిత విద్యను అభ్యసించడానికి ఒకటవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు నలబోలు రవిచంద్ర,కాకర్ల సత్యనారాయణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విద్యా హక్కు చట్టం 2009 సెక్షన్12( 1) (సి) ప్రకారం ప్రైవేటు పాఠశాలలో 25 శాతం సీట్లు దారిద్ర రేఖకు దిగువుగా ఉన్న పిల్లలను ఉచితంగా చేర్చుకోవాల్సి ఉంది. షెడ్యూల్ కులాలు 10 శాతం,షెడ్యూల్ తెగలు 4 శాతం,బలహీన వర్గాలు,మైనార్టీలు 6 శాతం,అనాథలు విభిన్న ప్రతిభావంతులు,హెచ్ఐవి బాధితుల పిల్లలకు 5 శాతం ప్రైవేటు పాఠశాలలో విద్య అభ్యసించడానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆధార్,కుల,ఆదాయ ధ్రువీకరణ,రేషన్ కార్డ్,పాస్పోర్ట్ ఫోటోతో ఈ నెల 20 నుంచి మార్చిలోపు సచివాలయాలు,నెట్ సెంటర్లు,మండల విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థుల వివరాలను మార్చి 25న ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# తిరునాళ్లను నిర్వహించడంలో ఘోర వైఫల్యం

## భక్తులను తీవ్ర ఇక్కట్లకు గురిచేశారు..

### పల్నాడు జిల్లా వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

నరసరావుపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :: ప్రతిష్ఠాత్మకమైన కోటప్పకొండ తిరుణాల నిర్వహించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఘోరంగా విఫలమయ్యారని వైయస్సార్సీపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు.సరిగ్గా అవగాహన లేకపోవడం, కొత్తగా వచ్చిన జిల్లా అధికారులు కొత్త ప్రయోగాలు చేయడంతో కోటప్పకొండ తిరునాళ్లను నిర్వహించడంలో భక్తులకు సమస్యలను తెచ్చి పెట్టాయని డాక్టర్ గోపిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక గుంటూరు రోడ్డులోని వైసిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు త్రికోటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు కోటప్పకొండకు వచ్చారని, ఐతే, కొండపైకి వెళ్లేబస్ స్టాండ్ కిలోమీటర్ల మేర దూరంగా పెట్టడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. అంతేకాకుండా ఘాట్ రోడ్డులో మూడు గంటల పాటు ట్రాఫిక్ జామ్ అయిందని భక్తులను మెట్లు మార్గానికి తరలించడంతో చాలా ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఒక పాప అపస్మరక స్థితికి వెళ్లడానికి ప్రధాన కారణం అయిందని ఆరోపించారు. తిరునాళ్లకు వ్యాపార బండ్లు పెట్టిన వారి వద్ద కూడా టీడీపీ ద్వితీయ శ్రేణి నాయకులు ఒక్కో బండికి 1000 2000 వసూలు చేసినట్లు చెప్పారు. తిరునాళ్లలో ఓ హోమ్ గార్డ్ మద్యం అమ్ముతున్నాడంటే కూటమి ప్రభుత్వం పని తీరు ఎలా ఉందో అర్థమవుతుందన్నారు. హోం గార్డ్ వెనుక ఎవరు ఉన్నారనే కోణంలో జిల్లా ఎస్పీ లోతైన విచారణ చేయాలని డిమాండ్ చేశారు. రొంపిచర్ల మండలంలో ఎమ్మెల్యే అరవిందబాబు, అతని అనుచరులతో క్యాసినో ఏర్పాటు చేసి, రెండు రోజుల్లో ఐదు కోట్లు మేర వివిధ రకాల జూదాలు ఆడించినట్లు ఆరోపించారు. అందులో ఎమ్మెల్యేకు 50 వాటా ఉందన్నారు. కోటప్పకొండ తిరునాళ్లను నిర్వహించడంలో ఎమ్మెల్యే కు అనుభవం లేదు గాని క్యాసినో నడిపించటంలో మంచి అనుభవం ఉందని ఏద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఇప్పటి వరకు కోటప్పకొండ ఆలయ కమిటీ ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. ఆలయానికి వచ్చే ఆదాయంలో ఎమ్మెల్యే మరియు ఆలయ అధికారి ఇద్దరు స్వాహా చేస్తున్నారని చెప్పారు. క్యూలైన్ వచ్చిన ప్రతి భక్తుడికి ఉచిత లడ్డు ఇస్తామన్నారని, ఎంతమందికి లడ్డు అందించారో చెప్పాలన్నారు. తిరునాళ్ల సందర్భంగా కోటప్పకొండలో వైసీపీ ప్రభ దగ్గర జనం లేకుండా రూరల్ ఎస్ఐ కిషోర్ లాఠీ ఛార్జ్ చేశారని, ఇప్పుడు ఓపెన్ గా చెప్తున్నా ఎస్ఐ కిషోర్ ను వదిలే ప్రసక్తే లేదన్నారు. అతని పేరును డిజిటల్ బుక్ లో చేవిస్తామన్నారు. ఎమ్మెల్యే చీపుర పట్టుకోవడానికి తప్ప, అభివృద్ధికి పాటు పడటం లేదని అన్నారు.



# ముంపు బాధితులకు రెండో విడత పరిహారం చెల్లించాం: ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త: బెల్లంకొండ మండలం ఎమ్మాజిగూడెం ముంపు బాధితుల 15 ఏళ్ళ వ్యధను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వినిపించారు.

2004లో ముంపు గ్రామంగా ప్రకటించి 2009 లో మొదట విడత 96 ఇళ్ళను తీసుకుని పరిహారాన్ని చెల్లించడం జరిగిందన్నారు.2010 లో జీఓ నంబర్ 27 ద్వారా 129 కుటుంబాలను బాధిత కుటుంబాలుగా ప్రకటించి రెండవ విడత పరిహారాన్ని చెల్లించడం జరిగిందన్నారు. 129 కుటుంబాల్లోని 247 మంది 18 సంవత్సరాలు దాటిన వారికి పరిహారం చెల్లించాల్సిన అవసరం ఉందని గత ప్రభుత్వంలో ఈ ఫైల్ ను కోల్డ్ స్టోరేజ్ లో పడేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫైల్ ను వెలికి తీసి అన్నీ శాఖలకు పంపించామన్నారు.చివరిగా ఆర్థిక శాఖ వద్ద ఈ ఫైల్ ఉందని దీని పై కూటమి ప్రభుత్వం స్పందించి బాధితులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కోరారు.కూలిపనులు చేసుకుంటూ బ్రతికే వారు జీవనాధారం కోల్పోయి ఇబ్బంది పడుతున్న బాధితులను ఆదుకోవాలని కోరారు.



# వరకట్న వేధింపులపై కేసు నమోదు

పెదకూరపాడు,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త: మూసాపురం గ్రామానికి చెందిన గుంజి లక్ష్మి ్మ లావణ్య 2021 లో వివాహం జరిగింది భర్త శ్రీనివాసరావు కృష్ణాజిల్లా నందిగామ గ్రామానికి చెందిన వ్యక్తి. అదనపు కట్నం కోసం లక్ష్మీ ్మ లావణ్యను భర్త అత్తమామలు వేధిస్తున్నారని పెదకూరపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారు. ఎస్సై గిరిబాబు విచారణ చేపట్టి అనంతరం కేసు నమోదు చేశామన్నారు.



# నేటి నుండి రంజాన్ మాసం ప్రారంభం

## ..ముస్లీం సోదరులకు పవిత్రమైన పండుగ రంజాన్

## ..అయిదు పూటల నమాజ్ నిష్టకు నిదర్శనం

యడ్లపాడు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త : రంజాన్ అంటే ముస్లింలకు ఎంతో ఇష్ట మైన పండుగ. ఈ మాసంలో ఒక రాత్రి వెయ్యి నెలల కంటే శ్రేష్టమైనదిగా భావిస్తారు. ఒక ఫర్జ్ అరాధన పూర్తి చేసినవారికి 70 ఫర్జ్ల పుణ్యఫలం లభిస్తుందని వీరి విశ్వాసం. అందుకే ముస్లీంలు రంజాన్ శుభప్రదం. పవిత్రమైన నెలగా భావిస్తారు. గురువారం ఉదయం నుండి రంజాన్ మాసం ప్రారంభం అవుతుందని మత పెద్దలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా మసీదులు ముస్తాబుచేశారు. ఎందుకంటే ఇది బాహ్య సౌందర్యాలకు తావివ్వక అత్మసౌందర్యానికి పట్టం కట్టే అరుదైన పండుగ. ఎద నిండా అధ్యాత్మిక పరిమళాలను వెదజల్లే సంతోషాల పండుగ. వ్యక్తిని అతని వ్యక్తిత్వాన్ని ఉన్నతంగా, ఉత్తమంగా తీర్చిదిద్దే కఠినతర మైన అధ్యాత్మిక మార్గం రోజు(ఉపవాసాలు) ప్రత్యేకత. ఈ పండుగ నెలరోజులు రోజా ఉన్నవారిలో సప్తవ్యసనాలను తొలగించి, ఇతరుల పట్ల దయా,కరుణ, ప్రేమ, వాత ్సల్యాలను పెంపొందిస్తాయని ముస్లీంలకు నమ్మకం. ఉపవాస దీక్ష మానసిక, శారీరక, అధ్యాత్మిక వికాసానికి దోహదపడుతుంది. ఒక్క మాటలో తెలపాలంటే సాధారణ వ్యక్తి జీవితాన్ని సమాజానికి ఉపయోగ పడే సద్గుణాలను నింపి, సోదర భావాన్ని కలిగిస్తుంది. ఇస్లాం ధర్మం యొక్క ప్రధాన లక్ష్యం ఇదే. రంజాన్ నుండి షవాల్ వరకు పవి త్ర రంజాన్లో ముస్లీంలు అచరించే ఉపవాస దీక్షలకు పలు విశిష్టతలు ఉన్నాయి. రంజాన్ నెల వంక దర్శనం కలుగకానే మరుసటి రోజు నుంచి షవ్వాల్ నెల వంక కనిపించే రోజువరకు ఉపవాసం ఉంటారు. రోజు వేకున జామున ప్రారంభమైన సహరీ లో దీక్షలు మొదలౌవుతాయి. సూర్యాస్తమయం తదుపరి మగ్రీబ్ నమాజ్ ముందుగా ఇఫ్తార్ లో దీక్షను విమిస్తారు. దైవభక్తి, క్రమశిక్షణ, ఈ కఠోర దీక్షద్వారా అలవరతాయి. సహరీ నుంచి ఇఫ్తార్ వరకు ఎలాంటి అన్న పానీయాలు తీసుకోరు. ప్రతిరోజు 5పూటలా నమాజ్ అచరించటం తప్పనిసరి. దీంతోపాటు రాత్రివేళలో ప్రత్యేక తరావిహ్ నమాజ్ అచరించడం రంజాన్మాసానికే ప్రత్యేకత. పవిత్ర ఖురాన్లోని 30 భాగాలలో రోజు ఒక భాగాన్ని 20 రకాతులుగా విభజించి తరావిహ్ నమాజ్లో పఠించటం విశేషం. ఈ విధంగా ముస్లీంలు అచరించటం చాలా గొప్పవిషయం. ప్రతి గ్రామంలోని మసీద్లు రోజు అయిదు పూటలా నమాజ్తో నిండి పోతున్నాయి. గురువారం నుండి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న సందర్భంగా ఉపవాస దీక్షలకు ప్రారంభించనున్నారు. అనంతరం మసీద్లలో ప్రత్యేక నమాజ్ నిర్వహించుతారు.







## జే ఈ ఈ మెయిన్స్ సెక్షన్ వన్ ఫలితాలలో కర్లపాలెం విద్యార్థులు హవా




**కర్లపాలెం,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ బాపట్ల లో చదువుతున్న కర్లపాలెం గ్రామంకు చెందిన ప్రముఖ మెడికల్ షాప్ అధినేత బొమ్మిశెట్టి రామ కిషోర్ కుమారుడు బొమ్మిశెట్టి వరుణ్ సాయి 99:31 పర్సంటైల్ సాధించి మొదటి స్థానం కైవసం చేసుకుని అడ్వాన్స్ క్వాలిఫై అవటం జరిగిందిమరొక విద్యార్థి కర్లపాలెం గ్రామం కు చెందిన కిరాణా షాప్ అధినేత కె మురళి కుమారుడు మనోజ్ 97:16 పర్సంటైల్ సాధించి రెండో స్థానం కైవసం చేసుకుని అడ్వాన్స్ కి క్వాలిఫై అయ్యారుఈ సందర్భంగా శ్రీ చైతన్య కాలేజీ బాపట్ల ప్రిన్సిపాల్ పి మోహన్ రావు కళాశాల యాజమాన్యం. గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాపట్ల జిల్లా వార్త



## గుడ్‌వాటర్ ఛానల్‌కు పడిన గండి పూడ్చివేత



**నిజాంపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నిజాంపట్నంకు సాగునీటిని, తాగునీటిని అందించే ఏకైక కాలవ గుడ్‌వాటర్ ఛానల్. దీనికి గండి పడటంతో పూడ్చివేత పనులు నిర్వహించారు. గండి పడిన విషయం వెంటనే గ్రహించిన సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు పోలిరాజు, కృష్ణా పశ్చిమ డెల్టా ఛైర్మన్ పంతాని మురళీధరరావుకు విషయం తెలియజేశారు. స్పందించిన ఆయన వెంటనే మరమ్మతులు నిర్వహించాలని తమ కమిటీ ప్రతినిధి మునాఫ్ ను అక్కడికి పంపారు. పోలిరాజు,మునాఫ్‌లు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వెంటనే గండి పూడ్చివేత పనులు నిర్వహించారు.

## జిల్లాలో పుష్కలంగా అందుబాటులో యూరియా

**-అందుబాటులో 7,382 మెట్రిక్ టన్నుల నిల్వలు.**
**-అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు.**
**జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.**



**బాపట్ల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించి ఎరువుల కొరత లేదని, రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎరువుల విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. రాబోయే 21 రోజులకు సరిపడా 7,382 మెట్రిక్ టన్నుల యూరియా సిద్ధంగా ఉందన్నారు.జిల్లాలోని వివిధ కేంద్రాల్లో ఉన్న నిల్వల వివరాలను కలెక్టర్ వెల్లడించారు. మార్క్ ఫెడ్ గోదాములు: 2,718 మెట్రిక్ టన్నులుప్రైవేట్ రిటైల్ వ్యాపారులు: 2,245 మెట్రిక్ టన్నులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు 1,345 మెట్రిక్ టన్నులురైతు సేవా కేంద్రాలు 705 మెట్రిక్ టన్నులుటోకు వ్యాపారులు 204 మెట్రిక్ టన్నులుజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలు-136 మెట్రిక్ టన్నులుకంపెనీ గోదాములు-29 మెట్రిక్ టన్నులు ఉందన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం 45 కిలోల యూరియా బస్తా ధర రూ. 266.50 మాత్రమేనని ఆయన తెలిపారు.ఎవరైనా నిర్ణీత ధర కంటే ఎక్కువకు విక్రయిస్తే లేదా కృత్రిమ కొరత సృష్టించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఈ విషయాన్ని గమనించి, ఆందోళన పడకుండా సాగు పనులు చేసుకోవాలన్నారు.

## బాధితులకు బాసటగా చర్యలు : ఎమ్మెల్యే ఆనందబాబు



**భట్టి ప్రోలు(రేపల్లె),ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** బాధితులకు బాసటగా ఆర్థిక సహాయం అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని మాజీ మంత్రి,వేమూరు నియోజకవర్గ శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు చెప్పారు.బుధవారం భట్టిప్రోలుకు చెందిన టి.ప్రకృతాంబకు రూ.2 లక్షల 70 వేల 768,అమృతలూరు మండలంలోని గోవాడకు చెందిన అమృతలూరి జ్యోతికి రూ.లక్షా 79 వేల 178 వంతున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స చేయించుకున్న ఇరువురి వివరాలను రిఫరెన్స్ లెటర్ ద్వారా సిఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపడం జరిగిందన్నారు.ఈ నేపథ్యంలో మంజూరైన ఎల్‌ఓసి పత్రాలను లబ్ధిదారులకు అందజేసామని చెప్పారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలకు ప్రయోజనం కలుగుతున్నదని నక్కా ఆనందబాబు వెల్లడించారు.

## శివాజీ స్ఫూర్తితో ధర్మరక్షణకు పాటుపడాలి



**భట్టిప్రోలు(రేపల్లె),ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ శివాజీ స్ఫూర్తితో ధర్మరక్షణకు పాటుపడాలని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా సంస్కృతి ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ అన్నారు.బుధవారం భట్టిప్రోలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రలోని పూణె శివారు శివనేరి కోటలో షాజీ బోంస్లే,జిజియాభాయి దంపతులకు 1630 సంవత్సరం ఫిబ్రవరి 19వ తేదీ శివాజీ జన్మించారన్నారు.శివాజీ తల్లి జిజియాభాయి మహాభారతం,రామాయణం గాధలు నేర్పించిన కారణంగా హిందూ ధర్మాన్ని పాటిస్తూ ధైర్యసాహసాలతో 16 సంవత్సరాల వయసులోనే రాయఘడ్ కోటను జయించి 300 కోటలకు పైగా హస్తగతం చేసుకుని ఛత్రపతి శివాజీగా గుర్తింపు పొందారని ఆయన వివరించారు.హిందూ ధర్మ రక్షకునిగా చరిత్రలో నిలిచిన శివాజీ జయంతి కార్యక్రమాన్ని ప్రతి హిందువు జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా ప్రముఖ్ బి.అరుణకుమారి,కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు,కె.రవితేజ,ధర్మ ప్రచారక్‌లు చింతల మురళీకృష్ణ,జంజనం హేమశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం మంజూరుకు బాధితుల వినతి



**రేపల్లె, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** రహదారి విస్తరణలో భాగంగా భవనాలకు జరిగిన నష్టాన్ని మంజూరు చేయడంలో తాత్సారం జరుగుతున్నదని వెంటనే న్యాయం చేయాలని బాధిత కుటుంబాల తరపున బుధవారం బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలుసుకుని వినతిపత్రం సమర్పించినట్లు పినపాల సత్యసాయిబాబు వెల్లడించారు.రేపల్లె పట్టణంలోని ఓల్డుటౌన్‌లో అరవపల్లి-గంగడిపాలెం రహదారిలో 2022వ సంవత్సరంలో రహదారి విస్తరణకు సంబంధించి అప్పటి ప్రభుత్వం స్థలాలు,భవనాలు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించలేదని ఆందోళన వెలుబుచ్చారు.టిడిఆర్ బాండ్స్,భవనాలకు జరిగిన నష్టం నేటికీ అందలేదని పినపాల సత్యసాయిబాబు తెలిపారు.రేపల్లె పురపాలక సంఘం నుండి లేదా రహదారుల భవనాల శాఖ నుండి తమ సమస్యకు పరిష్కార మార్గం చూపించాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కోరటం జరిగిందన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ఆధారాలను జాయింట్ కలెక్టర్‌కు అందజేసినట్లు ఆయనచెప్పారు.ఈ కార్యక్రమంలో కె.లింగమూర్తి, డి.సురేష్, ఎం.కృష్ణప్రసాద్,బిజెపి ఒబిసి విభాగం రాష్ట్ర కార్యదర్శి కొక్కిలగడ్డ శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై కత్తితో దాడి



**చెరుకుపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** నడింపల్లి గ్రామంలో చందోలు సామ్రాజ్యం అని రజక మహిళపై నిర్దాక్షిణ్యంగా కత్తితో దాడి చేసిన వాక సత్యనారాయణ పై చట్టప్రకారం వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని చెరుకుపల్లి పోలీస్ శాఖ వారిని చెరుకుపల్లి మండల రజక సోదరులు తరఫున డిమాండ్ చేస్తున్నాము. తన అక్క కూతురు పట్ల అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినవెందుకని ప్రశ్నించగా చాకలి దానివి బట్టలుతుకునేదానివి నువ్వు నన్ను అడిగే మాత్రపదానివా అవసరమైతే ఏదైనా చేస్తాను అంటూ సామ్రాజ్యంపై కత్తి తీసుకొని మెడ నరక పోగా సామ్రాజ్యం తన ఎడమ చేయి అడ్డుపెట్టడంతో చేతికి నాలుగు వేళ్ళు తెగి తీవ్రంగా రక్త గాయాలయ్యాయి. అంతేకాకుండా నిందితుడు సత్యం నారాయణ సామ్రాజ్యం పట్ల నువ్వు బట్టలుతుక్కునే చాకలి దానివి నువ్వేం చేస్తావు నువ్వు ఏమి చేస్తావు ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో, నీకు చేతమైంది చేసుకో అంటూ దుర్భాషలాడాడు. నిందితుడు వాకా సత్యనారాయణ పట్ల గతంలో కూడా మహిళను బెదిరించాడని ఫిర్యాదులు ఉన్నాయని గ్రామంలో వినికిడి ఎంతటి అహంకారపూరితంగా ఒక మహిళ పట్ల అనుచితంగా కత్తితో దాడి చేసిన వాకా సత్యనారాయణ పై వెంటనే చట్టప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా చెరుకుపల్లి మండలం రజక సోదరులుగా ప్రభుత్వ ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నాము. మునుముందు అతను మరో ఆడపిల్ల పట్ల ఈ విధంగా ప్రవర్తించకుండా మరియు నిందితుడు నుండి బాధితురాలు కు ప్రాణహాని ఏర్పడటంతో చెరుకుపల్లి పోలీసు వారి నుండి రక్షణ కూడా కల్పించాలని ఉన్నతాధికారులకు మనవి చేస్తున్నాము.

### ఉదయం10:30గంటలు అయినా

## తాళాలు తీయని సచివాలయాలు



**వట్టిచెరుకూరు,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** మండలంలో రోజురోజుకీ సచివాలయ సిబ్బంది సమయపాలనలో నిరక్ష్య ధోరణి అవలంబిస్తున్నారు. ఏదో ఒక సచివాలయం ప్రతిరోజు 11 తర్వాత మాత్రమే తెరుచుకుంటుంది. తెరిచినప్పటికీ ఒకరిద్దరు సిబ్బంది మాత్రమే సచివాలయంలో కనిపిస్తున్నారు. మిగతావారు ఎక్కడికి వెళ్తారో? ఏం చేస్తారో ఎవరికీ తెలియదు. కనీసం మూమెంట్ రిజిస్టర్ లో కూడా రాసే పరిస్థితి కనిపించడం లేదు.మండలంలో మేజర్ పంచాయితీ గ్రామం ముట్లూరులో రెండు సచివాలయాలు ఉన్నాయి. అధిక శాతం ఇప్పటి సచివాలయాలు ఎప్పుడు నిరక్ష్యం దర్శనమిస్తుంది. బుధవారం ఉదయం గం.10.30 నిమిషాలైనా కూడా రెండు సచివాలయాలు తాళాలు తీయలేదు. ఒక్కొక్కసారి ఉదయం 11 గంటల వరకు సచివాలయం తలుపులు కూడా తెరవని పరిస్థితి ఉందని గ్రామస్తులంటున్నారు . ఇక్కడ ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి అయితే అసలు సచివాలయం విధివిధానాలు పాటించిన దాఖలాలు లేవని అక్కడ గ్రామస్తులు నేరుగానే చెప్తున్నారు. కనీసం సిబ్బంది సమయపాలన పాటించాలనే సూచనలు కూడా ఇవ్వరు. ముందు పంచాయతీ కార్యదర్శి సమయపాలన పాటించకపోతే ఇక సిబ్బంది ఏం పాటిస్తారులే పాపం. కానీ సిబ్బంది ఎప్పుడు వస్తారోనని గ్రామస్తులు సచివాలయం బయట పడిగాపులు కాస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఇదంతా జరుగుతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించేలా చర్యలు చేపట్టవలసినదిగా ప్రజలు కోరుతున్నారు.

## ఖాతాదారుల ప్రయోజనాలే బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన లక్ష్యం



చెరుకుపల్లి ,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త : ఖాతాదారులు కోసం బ్యాంక్ ఆఫ్ ఇండియా వాళ్ళు పథకాలను ప్రవేశపెట్టిందని ఖాతాదారులు అవగాహనతో వాటిని సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ సుజీవ రాణి అన్నారు. బుధవారం బ్యాంకులో ఖాతాదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఖాతాదారుల నగదు డిపాజిట్లపై లాభసాటి వడ్డీ, వారికి బ్యాంకు కల్పిస్తున్న రుణ సదుపాయాలు, పీఎం జె జె బి వై, ఎస్బివై ప్రమాద బీమా పాలసీలు వలన కుటుంబ సభ్యులకు కలిగే ప్రయోజనాలను క్రెడిట్ ఇంచార్జి మాధవి ఖాతాదారులకు వివరించారు. ఖాతాదారులకు రుణాలు మంజూరులో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రథమ స్థానంలో నిలిచిందని అడ్మిన్ ఇంచార్జ్ నర్మదా తెలిపారు. సమావేశంలో క్యాషియర్ గోగినేని సురేంద్ర ,అడ్మిన్ క్లర్క్ కాసింఖాన్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, పలువురు పాల్గొన్నారు.

## రీసర్వేకు రైతులు సహకరించాలి

### తహశీల్దార్ సిద్దార్థ



**కొల్లిపర,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** గ్రామాల్లో జరుగుతున్న భూముల రీసర్వేకు రైతులు సహకరించాలని తహశీల్దార్ సిద్దార్థ అన్నారు .బుధవారం మండల పరిధిలోని తూములూరులో జరుగుతున్న భూముల రీసర్వేను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా సిద్దార్థ మాట్లాడుతూ భూములను రీసర్వే చేసేటప్పుడు తప్పనిసరిగా సంబంధిత రైతులు పంట పొలాల వద్ద ఉండేవిధంగా చూడాలన్నారు.కార్యక్రమంలో మండల సర్వేయర్ హరికృష్ణ,విలేజ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్ ఉద్యమంతో దేశభక్తి పెంపు

### మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయభాస్కర్




**పొన్నూరు, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** విద్యార్థుల్లో స్కౌట్ ఉద్యమం ద్వారా సేవా భావాన్ని, దేశభక్తిని, క్రమశిక్షణను పెంపొందింప చేయవచ్చని మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయభాస్కర్ సూచించారు. స్థానిక నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ఐదురోజుల శిక్షణా కార్యక్రమం ముగిసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేటి ఆధునిక సమాజంలో, స్పీడ్ యుగంలో విద్యార్థుల్లో నైతిక విలువలు లోపిస్తున్నాయని, ఈ స్కౌట్ ఉద్యమం ద్వారా వారిలో విలువలను పెంపొందింపచేయ వచ్చున్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి ఎం.ఏడుకొండలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఐదురోజుల పాటు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.విద్యార్థులు ఎంతో చురుగ్గా ఈ కార్యక్రమంలో పాల్గొని, కొంత మార్పును పొందినట్లు చెప్పారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా ఉన్నత విద్యలో, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి దూపం రాజు, సెక్రటరీ రీసోర్స్ పర్సన్స్ తాటి నరేష్‌కుమార్, షేక్ మీరా అర్జున్, లీడర్ కోర్సు ఆఫ్ లీడర్ ధనలక్ష్మి, గైడ్స్ కెప్టెన్సీ జాగర్లమూడి ఉమా, రజని, వి.లక్ష్మీ పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి పెట్టడం శుభపరిణామం



**కొల్లిపర,పిబ్రవరి 18 ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి పెట్టడం శుభపరిణామమని ఫ్రాన్స్ దేశానికి చెందిన ఫ్రెంచ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ సంస్థ ప్రతి నిధుల బృందం సభ్యులు డాక్టర్ బ్రూనో డోరిన్ డాక్టర్ క్లేర్‌లేపాల్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని అన్నవరం,మున్నంగి గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ బ్రూనో డోరిన్ డాక్టర్ క్లేర్‌లేపాల్ క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు.రైతులు 365 రోజులు కిచెన్ గార్డెన్ ఏ గ్రేడ్ తదితర పంటలు రైతులు అనుచరించే పద్ధతులు గురించి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.రాజకుమారి వారికి వివరించారు.కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయాధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని చేరే వరకు విశ్రమించకూడదు

### -వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు



**పొన్నూరు, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని, ఆ లక్ష్యాన్ని చేరే వరకు విశ్రమించకూడదని వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు చెప్పారు. నిడుబ్రోలు పిబిఎన్ కళాశాలలో బుధవారం మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్మీడియెట్ విద్యార్థులకు పరీక్షలను జయించడం ఎలా అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని చేరాలంటే తప్పనిసరిగా సెల్‌ఫోన్, సినిమా, సైబర్ ఫ్రెండ్స్, కేబుల్ టీవీ, చాటింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులకు తాము ఎంచుకున్న లక్ష్యం తప్ప మరేఇతర వస్తువులు, ఆలోచనలు కలుగకూడదన్నారు. శ్రద్ధగా పాఠ్యాంశాలను చదవాలని, అధ్యాపకులు చెప్పిన విషయాలను పాటించాలన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురైనట్లయితే చదువుకున్న విషయాలు కూడా మరిచిపోయే ప్రమాద ఉందన్నారు. అనంతరం ప్రత్యూష సుబ్బారావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిబిఎన్ కళాశాల విద్యార్థులు, వివేకా విద్యార్థులు, మానవత సంస్థ కార్యదర్శి నన్నపనేని బాలకృష్ణ, రమణ, నరసింహారావు, వివేకా, పిబియన్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

### ఐకమత్యంగా ఉండండి

## సంఘాలు అభివృద్ధి చేసుకోండి : ఏపిఎం




**కొల్లిపర,పిబ్రవరి 18, ప్రభాతవార్త:** స్వయం సహాయక సంఘాల సభ్యులు ఐకమత్యంగా ఉంటే సంఘాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఏపిఎం సుబ్బారావు అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర స్త్రీశక్తిభవనంలో గ్రామ సంఘాల సభ్యులతో జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు జీవన ప్రమాణాలు మెరుగుపర్చాలన్నదే ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుందన్నారు.ఏపిఎం జోషిబాబు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సక్రమంగా సద్వినియోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో సీసీలు టీ.మధు,వి.విజయకుమార్,ఎన్.వ్రమీలాదేవి,బుజ్జిబాబు,ఎమ్ఎస్‌ఏ సీతామహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 18(ప్రభాతవార్త):** మానవత్వమే ధ్యేయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందిస్తున్న కూటమి ప్రభుత్వం.రూరల్ మండల గ్రామం తేలప్రోలు కి చెందిన షేక్ షఫీఉల్లా,షేక్ కరీం (ఇద్దరికి) అత్యవసర వైద్య చికిత్స కోసం,తెనాలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ , మాజీ మంత్రి,ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చొరవ మరియు ప్రత్యేక సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (ఎల్ఓసి ) నుంచి రూ.2,37,504/ (రెండు లక్షల ముప్పై ఏడు వేల ఐదు వందల నాలుగు రూపాయలు) మంజూరైంది.ఈ ఆర్థిక సహాయానికి సంబంధించి చెక్కులను బుధవారం షేక్ షఫీఉల్లా మరియు షేక్ కరీం కుటుంబ సభ్యులకు, తెలుగుదేశం పార్టీ నాయకులు వసంతం అశోక వర్ధన,కేసన కోటేశ్వరరావు, మల్లవరపు విజయ్,బి.వి.చౌదరి అందజేశారు.ఆపద సమయంలో ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,అలాగే ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి,షఫీఉల్లా మరియు కరీం కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచాలి

### - మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు



**పొన్నూరు, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ తమకు సంబంధించిన ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు కోరారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొన్నారు. విద్యానగర్ ఆరవ వార్డులోని వాటర్ ట్యాంక్ సమీపంలో పిచ్చిమొక్కలు, ముళ్ళపొదలు పెరగడం వల్ల ఇబ్బందులు పడుతున్నట్లు చుట్టు ప్రక్కల ప్రజలు చెప్పడంతో తక్షణమే స్పందించారు మునిసిపల్ కమిషనర్. సిబ్బందిని రంగంలోకి దింపి ముళ్ళపొదలను, పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో చాలా ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగి ఉన్నాయని, వాటిని ఆయా స్థలాల యజమానులు శుభ్రం చేయించాలని కోరారు. ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచుకోకపోతే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకొంటామన్నారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి.పోతురాజు, మునిసిపల్ మేస్త్రీ లవకుమార్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

**తెనాలి మున్సిపాలిటీ, ఫిబ్రవరి 18,(ప్రభాతవార్త):** పట్టణంలోని బాలాజీరావు పేటలో అయ్యప్పపురం నందు ప్రధాన అయ్యప్ప దేవాలయం ఆవరణలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు 19వ తేదీ గురువారం ఉదయం అంకురార్పణ ధ్వజారోహణంతో ప్రారంభమవుతాయని ఆలయ ప్రధాన నిర్వాహకులు దుర్భా హరిబాబు తెలియజేశారు.ప్రతిరోజు సామూహిక కుంకుమ పూజలు జరుగుతాయని గురువారం ఉదయం నుండి 27వ తేదీ శుక్రవారం వరకు జరిగే కార్యక్రమాలలో ప్రతి రోజు సాయంత్రం రోజుకొక వాహనంపై అమ్మవారు అయ్యవారు పట్టణ పురవీధులలో ఊరేగుతారని ఉదయం నుండి సాయంత్రం వరకు విశేష పూజలు అభిషేకాలు జరుగుతాయని, ఈ కార్యక్రమాలలో భక్తులు వేలాదిగా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలియజేశారు.ఈ సందర్భంగా ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా మార్చి2 వ తేదీన శ్రీ



కళ్యాణ వెంకటేశ్వర స్వామికి వార్షిక శాంతి కల్యాణం జరుగుతుందని, ఆరోజు ఉదయం నుండి కళా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతుందని, అనంతరం,అన్నప్రసాద వితరణ జరుగుతుందని, అర్చకులు దుర్భా హరిబాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దుర్భా నరసింహ,చెక్కా శ్రీను,డాక్టర్ శ్రీను,మహిళా మండలి సభ్యురాలు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# షర్మిల సభను విజయవంతం చేయండి : కాంగ్రెస్ నేతలు పిలుపు

**తెనాలి మున్సిపాలిటీ,ఫిబ్రవరి 18,(ప్రభాతవార్త):** ఉపాధిహామీ పరిరక్షణ యాత్ర రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్. షర్మిలారెడ్డి ఫిబ్రవరి 20వ తేదీన తెనాలి రానున్నారని,



ఈ సందర్భంగా నియోజకవర్గం నుండే కాకుండా జిల్లావ్యాప్తంగా, కాంగ్రెస్ వాదులు, అభిమానులు,రైతు సోదరులు పెద్దఎత్తున పాల్గొని ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని,పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ శాసనసభ్యులు షేక్ మస్తాన్ వలి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో షర్మిలా రెడ్డి పాల్గొనే బహిరంగ సభ ను పరిశీలించటానికి, గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యన్నం సుధీర్, తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు తో కలిసి బహిరంగసభ ఏర్పాట్లు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం తో వ్యవసాయ కూలీలు,రైతులకు ఎంతో ఆర్థికవెసులుబాటు కలిగిందని,సంవత్సరంలో ఏడు ఎనిమిది నెలలు వారికి పనులు కల్పించి, గ్రామీణ రైతుకూలీలకు అండగా నిలిచేదని,అలాంటి ఈ పథకాన్ని కేంద్రప్రభుత్వం పేరు మార్చి నిర్వీర్యం చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టే క్రమంలో,కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ సూచన మేరకు,రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి ఫిబ్రవరి 20వ తేదీన తెనాలి మార్కెట్ సెంటర్లో భారీ బహిరంగసభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కావున ప్రజలు కాంగ్రెస్ వాదులు పార్టీ అభిమానులు రైతు సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలీ,గుంటూరు జిల్లా అధ్యక్షులు యన్నం సుదీర్, గుంటూరు టౌన్ అధ్యక్షులు ఖలీల్,గుంటూరు జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు కరీమ్,తెనాలి టౌన్ ప్రెసిడెంట్ పొన్నూరు నాగసూర్య శేశిధర్, గుంటూరు జిల్లా జనరల్ సెక్రెటరీ యన్నంశెట్టి శివరామకృష్ణ ప్రసాద్,ఏపీసీసీ ఎస్సీ సెల్ మోషే,పెనుగొండ శివకుమార్,ఎన్. మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానం పాలకమండలి సభ్యులను కలిసిన జనసేన పార్టీ నేతలు

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా జోన్ కన్వీనర్, బాపట్ల జిల్లా, చీరాల నియోజకవర్గం పరిశీలకులు, శ్రీశైలంలోని ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు ఆలా అనీల్ కుమార్ ను తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో జనసేన పార్టీ నేతలు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకట రత్తయ్య,యువజన నేత యర్రగోపుల జయదీప్ మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు ప్రకాశం జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తూ, అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేసిన అనీల్ ను పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ శ్రీశైల మల్లిఖార్జున స్వామి వారి సేవలో నిమగ్నమయ్యే అవకాశం కల్పించినందుకు చాలా గర్వంగా ఉందన్నారు. జనసేన ప్రస్థానంలో ఎన్నో ఒత్తిడిలు తట్టుకుని పవన్ కళ్యాణ్ కు అండగా నిలబడిన అనీల్ పోరాట పటిమ, సేవాకార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. తిరుమల లడ్డు కల్తీ జరిగిందన్న అంశంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరిగిన విచారణలో సిబిఐ నివేదిక స్పష్టమైన వాస్తవాలను వెలుగులోకి తీసుకొచ్చినప్పటికీ వైసీపీ నాయకులు ఎదురుదాడి ధోరణితో మాట్లాడడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల లడ్డులు అన్ని తిరుమలలోనే తయారవుతాయని



హైదరాబాదులోని ఒక డైరీ నుంచి, పలమనేరులోని మరో సంస్థ నుండి వేల కిలోల నెయ్యిని ప్రత్యేకంగా తెప్పించి తయారు చేయడం సాధ్యమేనా అని ప్రశ్నించారు. ఈ వ్యవహారాన్ని కూటమి నేతలపై వ్యక్తిగత దాడులుగా మలిచే ప్రయత్నాలను ప్రజలు గమనించాలని, దీనిని పూర్తిస్థాయిలో ఖండించాలని పిలుపునిచ్చారు. భక్తుల మనోభావాలను గౌరవించడమే నిజమైన ధర్మ రక్షణ అని వివరించారు. కార్యక్రమంలో తాడేపల్లి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు, మంగళగిరి నియోజకవర్గ జనసేన నాయకులు తిరుమలశెట్టి కొండలరావు, గుంటూరు నగర కార్యదర్శి కల్లగంటి త్రిపుర, ప్రముఖ వ్యాపారవేత్త దాది సాంబశివరావు, గుప్తా,స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మర్ ఐడి తప్పనిసరిగా ప్రతి రైతు చేయించుకోవాలి : ఏ ఓ

**కాకుమాను,ఫిబ్రవరి 18,(ప్రభాతవార్త ) :** మండలంలోని ఉన్న ప్రతి ఒక్క రైతు రబీ2025 సీజన్ లో వేసిన పంటలను పంట నమోదు చేయించుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి వి. సుధాకర్ తెలియజేసినారు .మండలంలోని బుధవారం రేటూరు, అప్పాపురం గ్రామాల్లో



పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్లో రైతులందరూ తప్పనిసరిగా తాము వేసిన పంటలను రైతులను ఆర్ఎస్కే సిబ్బంది ద్వారా ఈక్రాప్ బుకింగ్ చేపించుకోవాల్సిందిగా తెలియజేసినారు.ఈ క్రాప్ కు ఆఖరి తేదీ ఫిబ్రవరి 20 తేదీ లోపు చేయించుకోవాల్సిందిగా తెలియజేయడమైనది.రబీ సీజన్లో మినుము,లో బూడిద తెగులు నివారణకు ప్రోపికొన జోల్ 1 మీ.లీ లీటరు నీటికి కలిపి 10 నుండి 15 రోజుల వ్యవధి లో రెండు సార్లు పిచికారీ చెయ్యాలి. తుప్పు తెగులు నివారణకు హెక్సకొనాజోల్ 2మీ.లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి.ప్రతి రైతు కూడా 11 అంకెల ఫార్మర్ ఐడి తప్పనిసరిగా చేయించుకోవాలి. ప్రతి రైతు పాస్ బుక్ కాపీ మరియు, ఆధార్ కాపీ తీసుకొని గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి ఫార్మర్ ఐడి తప్పనిసరిగా చేయించుకోవాలి అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కే సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించిన మలేరియా సిబ్బంది

**దుగ్గిరాల మండలం ఫిబ్రవరి 18(ప్రభాతవార్త):** గుంటూరుజిల్లా మలేరియా అధికారి తలాటం మురళీ కృష్ణ సుబ్బరాయణం సూచనల ప్రకారం, బుధవారం ఈమని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రయోగశాలను పరిశీలించి, కీటక జనిత వ్యాధుల తీవ్రత , క్షేత్రస్థాయిలో మలేరియా



రక్తపూతల నమూనాలు ఏ విధముగా ఆరోగ్య సిబ్బంది సేకరించుచున్నది,తదుపరి ప్రయోగశాలకు పంపించుట తదితర అంశములను క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు,సలహాలను ల్యాబ్ టెక్నీషియన్ కు తెలియజేయడం జరిగినదని తెనాలి సబ్ యూనిట్ అధికారి శ్రీకంత ఉమాకాంత్,ఇన్చార్జి గ్రామీణ సబ్ యూనిట్ అధికారి అందె బాలచంద్రమోళి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్ తుల్లిమిల్లి వెంకటేశ్వరరావు , ల్యాబ్ టెక్నీషియన్ సయ్యద్ మున్ని, పాల్గొన్నారు.

# గ్లోబల్ఇండీ ఫిలింఫెస్టివల్ ఆఫ్ ఇండియా అవార్డులకు ఎంపికైన పట్టణ ప్రముఖులు

**తెనాలి టౌన్ ఫిబ్రవరి18(ప్రభాతవార్త):** గ్లోబల్ఇండీ ఫిలింఫెస్టివల్ ఆఫ్ ఇండియా,దాశరథి థియేటర్ సంయుక్త నిర్వహణ లో ఫిబ్రవరి 20న హైదరాబాద్ లోని దాశరథి థియేటర్లో సినీ రంగంలో ప్రతిభ చూపుతున్న వ్యక్తులకు అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొంటారని,ఈ మేరకు నిర్వాహకుల నుంచి ధృవీకరణ పత్రాలను అందుకున్నారు.ది బెస్ట్ అవార్డ్స్ ఆఫ్



ఎక్స్ లెన్సీ అవార్డులకు తెనాలికి చెందిన ఈదర టాకీస్ అధినేత,రోటరీక్లబ్ ప్రముఖులు ఈదర వేంకట పూర్ణ చంద్,కనపర్తి రత్నాకర్లు ఎంపికయ్యారు. .ఇటీవల ఎడ్యుకేషన్ నేపథ్యం లో రత్నాకర్ దర్శకత్వంలో రీబూట్ అనే సందేశాత్మక షార్ట్ ఫిలిం నిర్మించి నందుకు ఈదర పూర్ణచంద్,వరల్డ్ రికార్డ్ హోల్డర్ కనపర్తి రత్నాకర్ సినిమా శిశిరం చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. విడుదల కాక ముందే ఈ చిత్రం లోని భక్తి పాట మూడు కనులు చాలవా ముక్కంటి సోషల్ మీడియాలో ట్రెండింగ్ సృష్టించింది. అందుకు గాను బెస్ట్ మ్యూజికల్ వీడియో విభాగం లో కనపర్తి రత్నాకర్ ఎంపికైనట్లు మంగళవారం ఒక ప్రకటనలో వివరాలను తెలిపారు.తనను ప్రోత్సహిస్తున్న శ్రీకృష్ణ ఆర్ట్స్ నిర్మాతలు వెంకట్ ప్రసాద్ అమిరినేని, సాధు చలపతి, కన్నెగంటి రవి, అనిల్ కుమార్, ఈదర టాకీస్ బ్యానర్ అధినేత ఈదర వేంకట పూర్ణ చంద్ లకు ఆయా చిత్ర యూనిట్ సభ్యులకు రత్నాకర్కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే రీబూట్ షార్ట్ ఫిలిం నాలుగు ఫిల్మ్ ఫెస్టివల్స్ లో అవార్డులు గెలుపొందడం సంతోషకరమన్నారు.

# వరగాని,పుసులూరు గ్రామాల్లో రెవిన్యూ గ్రామసభలు

**పెదనందిపాడు, ఫిబ్రవరి 18, (ప్రభాతవార్త)** పెదనందిపాడు మండలం లోని వరగాని, పుసులూరు గ్రామాలలో భూ రీసర్వే సమస్యలపై గ్రామ సభలు బుధవారం మండల తహశీల్దార్ ఎస్ హేనా ప్రియ ఆధ్వర్యంలో



నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుంటూరు ఆర్డీవో కె శ్రీనివాసరావు, ఎడి సర్వేయర్ పవన్ కుమార్, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ (ఐఓఎస్) కిషోర్ బాబు, డిఐఓఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వేలో తప్పిదాలను సరిచేస్తామని చెప్పారు. తిరిగి ఈ రెండు గ్రామాలలో రీ సర్వే నిర్వహించి తప్పిదాలను సరిచేసి రైతులకు పాసుపుస్తకాలు అందజేస్తామని తెలిపారు. త్వరలో ఈ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని రైతులు సహకరించాలని ఆర్డీవో కే శ్రీనివాసరావు తెలియజేశారు.

# దివంగత మాజీ ఎమ్మెల్సీ,ఐలాపురం వెంకయ్య సేవలు చిరస్మరణీయం

**తెనాలి టౌన్, ఫిబ్రవరి18(ప్రభాతవార్త):** పేదబడుగు బలహీనవర్గాల నాయకుడు మాజీ ఎమ్మెల్సీ, ఐలాపురం వెంకయ్య మృతి బీసీ వర్గాలకు తీరనిలోటని ఏపీ నవచైతన్య బీసీ సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడి బోయిన గంగా యాదవ్ పేర్కొన్నారు. తెనాలి మార్కెట్ సెంటర్ లోని కార్యాలయంలో బుధవారం ఐలాపురం వెంకయ్య చిత్రపటానికి నవచైతన్య బీసీ సంక్షేమ సేవ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మేడిబోయిన గంగా యాదవ్ పాల్గొని వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చిన్ననాటి నుండి కష్టపడి అంచలంచలుగా ఎదిగి విజయవాడలో



హోటల్ ఐలాపురం నిర్మాణం చేసి మంచి పేరుప్రఖ్యాతులు గడించినట్టు గుర్తు చేశారు.ఈ క్రమంలోనే ఆయన ఎమ్మెల్సీగా పనిచేసి బీసీ వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసినట్టు వెల్లడించారు. ఆయన మృతి బలహీనవర్గాలకు తీరని లోటని అన్నారు.ఆయన పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు ఎం.భీష్మ పాములు,మేడిబోయిన రమణ,సిహెచ్. శ్రీనివాసరావు,ఎలమంద తదితరులు పాల్గొన్నారు.

# మార్చి మొదటి వారంలో అందుబాటులోకి ఎస్ఎస్సి హాల్ టికెట్లు

**గుంటూరు విద్య ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** ఎస్ ఎస్ సి నామినల్ రోల్స్ లో విద్యార్థి పేరు ,ఇంటి పేరు, పుట్టిన తేదీ సవరణలకు త్వరలో అవకాశం కల్పించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కెవి శ్రీనివాసులు రెడ్డి అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మార్చి మొదటి వారంలో హాల్ టికెట్లు పంపిణీ కి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేస్తూ 2026 లో నిర్వహించబడనున్న ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను హాజరుపరుస్తున్న అన్ని గుర్తింపు పొందిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలియజేయబడునది ఏమనగా, ఈసారి మొదటిసారిగా విద్యార్థుల నామినల్ రోల్ వివరాలు యు డైస్ పోర్టల్ నుండి సేకరించబడినవి. ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలు మార్చి16 నుండి ఏప్రిల్ 1 వరకు నిర్వహించబడును.అభ్యర్థుల హాల్ టికెట్లు మార్చి 2026 మొదటి వారంలో బి ఎస్ ఈ , ఆంధ్రప్రదేశ్ అధికారిక వెబ్సైట్లో అప్లోడ్ చేయబడును. అదనంగా సంబంధిత పాఠశాల లాగిన్లు, లీప్ యాప్ మరియు వాట్సాప్ గవర్నెన్స్ (మన మిత్ర) ద్వారా డౌన్లోడ్ చేసుకునే విధంగా అందుబాటులో ఉంచబడును.ఈ నేపథ్యంలో, ప్రధానోపాధ్యాయులు హాల్ టికెట్లలో పొందుపరిచిన విద్యార్థుల వివరాలు (ఇంటి పేరు, అభ్యర్థి పేరు, జనన తేది మరియు ఇతర వివరాలు) పాఠశాల రికార్డులతో సరిపోల్చి జాగ్రత్తగా పరిశీలించవలసినదిగా సూచించబడు చున్నది.ఇంటి పేరు, అభ్యర్థి పేరు మరియు జనన తేదీలో పొరపాట్ల సవరణ కోసం యుడైస్ పోర్టల్లో మార్చి 31కు ముందు ఒక నిర్దిష్ట సమయంలో సవరణ అవకాశం కల్పించబడును.కాబట్టి, ముద్రిత హాల్ టికెట్లలో ఏవైనా తేడాలు గమనించిన పక్షంలో అభ్యర్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ఇతర సంబంధిత వ్యక్తులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. నిబంధనల ప్రకారం మార్కుల మెమో (పాస్ సర్టిఫికేట్) జారీ దశ వరకు కూడా అవసరమైన సవరణలు చేసుకునే అవకాశం ఇవ్వబడును.పై విషయమై అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గమనించాలని శ్రీనివాసులు రెడ్డి కోరారు.

# ఉడా లేఔట్లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి జరిగిన అన్యాయంపై కమిటీని ఏర్పాటు చేయాలి

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సమయంలో మరియు వైసీపీ పాలనలో వైజాగ్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో ల్యాండ్ పోలింగ్ జరిగినటువంటి ఉడా లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి తీవ్ర అన్యాయం జరిగిందని, దీనిపై ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసి బాధితులకు శాశ్వత పరిష్కారం చూపాలని బుధవారం జరిగిన శాసనసభ సమావేశంలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు గౌరవ స్పీకర్ ను కోరారు. అలాగే రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ లోని మోడల్ స్కూళ్ళలో పీఈటీలను, కంప్యూటర్ ఆపరేటర్లను కాంట్రాక్ట్ పద్ధతిన, మరియు బాలికలకు రక్షణగా మహిళా వార్డెన్లను ఔట్ సోర్స్ లో నియమించారు. అయితే మహిళా వార్డెన్ లను అవుట్ సోర్సింగ్ నియమించుట వలన వారికి నష్టం వాటిల్లుతుందని, మహిళా వార్డెన్లను కూడా పీఈటీ మరియు కంప్యూటర్ ఆపరేటర్లతో సమానంగా కాంట్రాక్ట్ బేసిస్లో నియమించాలని కోరారు. విద్యా రంగంలో కూడా సంస్కరణలు అవసరమని అమ్మ దీవెన, తల్లికి వందనం వంటి పథకాల ద్వారా వచ్చే నిధులను ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అనుసంధానం చేయాలని సూచించారు. నియోజకవర్గాల్లో ఇప్పటికి 22ఏ కేటగిరీలో వ్యవసాయ భూములు ఉండడంతో రైతులు తమ భూములకు చట్టపరమైన హక్కులు పొందడంలో ఇబ్బందులు పడుతున్నారని, ఈ భూములను 22ఏ పరిమితుల నుండి విముక్తిచేసి రైతులకు స్థిరాస్తి హక్కులు కల్పిస్తే సామాజికంగా, ఆర్థికంగా మేలు జరుగుతుందని అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.



# ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేయవద్దు

## డిఈఓ షేక్. అన్సారీకి టిఎన్యుఎస్ నాయకుల వినతి

**గుంటూరు, ఫిబ్రవరి 18, ( ప్రభాతవార్త) :** గుంటూరు పట్టణంలోని కొన్ని ఎయిడెడ్ పాఠశాలలకు రికగ్నషన్ రెన్యూవల్ కు కరస్పాండెంట్స్ కి నోటీసులు ఇచ్చే సందర్భంలో ఆయా పాఠ శాల ప్రధాన ఉపాధ్యాయు లను ఎం ఈ ఓ ఒత్తిడికి గురిచేయుట జరుగు చున్నదని డిఈఓ షేక్. అన్సారీ కి టి ఎన్ యు ఎస్ నాయకుల వినతీ పత్రం ఇచ్చారు. ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి



చేయవద్దని వారు కోరారు. దీనివలన ఉపాధ్యాయులు భోదన పట్లఆసక్తి చూపలేక ఆందోళన చెందుచున్నారని వెల్లడించ్చారు. ఆయా స్కూల్స్ కరెస్పాండంట్ లకు, అధికారులకు మధ్య ప్రధాన ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి గురి అగుచున్నారని తెలిపారు.వాస్తవముగా జీవో నెం. 90 తేది 17నవంబర్ 23 ప్రకారం 3సంవత్సరాలు పూర్తి అయి న పిదప కోర్ట్ ఉత్తర్వుల ప్రకారం సదరు రికగ్నషన్ 8సంవత్సరాలు వరకు పొడిగించవలసివున్నదని వివరించారు. ఈ విషయం పై జిల్లా విద్యా శాఖదికారి స్పందిస్తూ రికగ్నషన్ లేని స్కూల్స్ కి జీతాలు నిలిపివేయటం జరుగదని, దాని గురించిసదరు పాఠశాల ఉపాధ్యాయులు ఆందోళనవద్దని, తగు ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ విషయం గురించి పాఠశాల కరెస్పాండంట్స్ తో చర్చిందం జరుగుతుందని తెలిపారన్నారు. డిఈఓని కలిసిన వారిలో టిఎన్యుఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. వి. జగదీష్ కుమార్, జిల్లా అధ్యక్షులు పసల బాలస్వామి, జనరల్ సెక్రటరీ పాలేటి జగదీష్ బాబు, గౌరవ సలహాదారులు కే.ఫణిదత్తు,పీటర్ పాల్ రిటైర్డ్ హెడ్ మాస్టర్ కే.జే.వరకుమార్,ఎయిడెడ్ టీచర్స్ పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ కార్యకలాపాల పై అప్పా స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థుల సదస్సు

**గుంటూరువిద్య, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటీ లోని అప్పా స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాంకింగ్ కార్యకలాపాలపై ప్రత్యేక అవగాహనా సదస్సు నిర్వహించారు. "డిపాజిట్ల నుండి డిజిటల్ చెల్లింపుల వరకూ ఎండ్ టు ఎండ్ బ్యాంకింగ్ కార్యకలాపాలు" అనే అంశంపై జరిగిన ఈ సదస్సుకు హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ (హైదరాబాద్) డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్ వడ్లమూడి ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఈ



సందర్భంగా ప్రకాష్ వడ్లమూడి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో బ్యాంకింగ్ రంగం వేగంగా డిజిటలైజేషన్ వైపు అడుగులు వేస్తోందని తెలిపారు. తక్షణ చెల్లింపులు మరియు లావాదేవీల త్వరితగతిన పరిష్కారం కోసం బ్యాంకులు సరికొత్త వ్యవస్థలను అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. డిజిటల్ మోసాలను అరికట్టడానికి, అనుమానాస్పద లావాదేవీలను గుర్తించడానికి బ్యాంకులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను విస్తృతంగా వినియోగిస్తున్నాయని వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన బి.బి.ఏ, ఎమ్.బి.ఏ కోర్సులు అభ్యసించిన విద్యార్థులకు బ్యాంకింగ్ నియామకాల్లో ప్రాధాన్యత ఉంటుందని, ఈ రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని ఆయన సూచించారు.ఆర్థిక వ్యవస్థకు బ్యాంకింగ్ కార్యకలాపాలు వెన్నెముక వంటివని, బ్యాంకులు ప్రజాధనంతో ముడిపడి ఉన్నందున ఇక్కడ అత్యంత కఠినమైన నియంత్రణలు మరియు పటిష్టమైన చట్టాలు అమలులో ఉంటాయని, వాటిపై విద్యార్థులు పూర్తి అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వి.వి.ఐ.టి.యు రిజిస్ట్రార్ వై. మల్లికార్జునరెడ్డి, అప్పా స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ డా॥ సి.హెచ్ ఉదయ్ కుమార్, విభాగాధిపతి డా॥ శివకోటి రెడ్డి, ప్లేస్మెంట్ డైరెక్టర్ ఏ. వెంకటేష్ మరియు వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు షెడ్యూల్ కులాల సామాజిక సాంఘిక ఆర్థిక అభివృద్ధికి ఖర్చు పెట్టాలి

**గుంటూరు విద్య ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** షెడ్యూల్ కులాల సబ్ ప్లాన్ నిధులు రాష్ట్రంలోని 59 ఉప కులాలకు సంబంధించిన అర్హులైన వారి సామాజిక సాంఘిక ఆర్థిక విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తగిన విధంగా ఖర్చు చేయాలని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే నెలలో నిధులు విడుదలయ్యే అవకాశం ఉందని ప్రభుత్వం జాగ్రత్తగా ఎస్సీల కొరకే ఆయా నిధులు సద్వినియోగం అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఎస్సీ పాఠశాలలు హాస్టల్లో సంక్షేమ పథకాలకు కేటాయించేలా కృషి చేయాలని ఏసుబాబు మాదిగ కోరారు .ఎస్సీలలోని 59 ఉపకులాలలో అర్హులైన వారికి ఆ లాభం చేకూరాలని ఆయన పేర్కొన్నారు. చర్మకారులైన వారికి ఈ నిధుల నుంచే ప్రభుత్వం సహాయం చేయాలని వారిని అన్ని విధాలుగా ఆదుకొని తగిన చేయూతను అందించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో కూడా రెండు దఫాలు ఈ అంశంపై ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. చర్మకారులకు కనీసం ఒక షెల్టర్ లేకుండా ఎండకి ఎండుతూ వానకి తడుస్తూ కష్టపడుతున్నారని ప్రభుత్వం వీరి పట్ల కనికరం చూపి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తగిన చొరవ చూపించి ఎస్సీ నిధులు సద్వినియోగానికి తగిన చర్యలు చేపట్టాలని ఏసుబాబు మాదిగ కోరారు.

# మార్చి 11, 12, 13 తేదీలలో ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీ టెస్టు

**గుంటూరు విద్య ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** ఈదేశవ్యాప్తంగా మార్చి 11, 12, 13 తేదీల్లో 3వ తరగతి విద్యార్థులకు ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీ టెస్ట్ తెలుగు, ఇంగ్లీష్ మరియు గణితంలో నిర్వహించడానికి జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు . డి సి ఈ బి గుంటూరు జిల్లా సెక్రెటరీ ఈ సందర్భంగాజిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు చేస్తూ మండలం లోని ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి విద్యార్థులకు ఇవ్వబడిన మోడల్ పరీక్షా పత్రాలను విద్యార్థులతో ప్రాక్టీస్ చేయించ వలసిందిగా కోరుచున్నాం అని పేర్కొన్నారు.తదుపరి ఎన్ సి ఈ ఆర్ టి నుంచి రాష్ట్రానికి ప్రాథమిక విద్యకు సంబంధించి నిధులను విడుదల చేయుటకు ఈ పరీక్షలో మెరుగైన ఫలితాలు చాలా ముఖ్యం అంటూ తెలిపారు.కనుక మండల విద్యాశాఖ అధికారులు అందరూ మీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఈ మోడల్ పేపర్స్ ను పంపి, వారు వారి విద్యార్థులందరికీ ఈ ప్రశ్న పత్రములతో తర్ఫీదు ఇచ్చి పరీక్షలు నిర్వహించే విధంగా చూడవలెను. వీటిని బాగా ప్రాక్టీస్ చేసిన విద్యార్థులు మాత్రమే మార్చి 11, 12, 13 తేదీల్లో జరిగే ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీ ఎగ్జామినేషన్ వ్రాయగలుగుతారనీ,కనుక శ్రద్ధ వహించవలసినదిగా కోరడమైనదనిసెక్రెటరీ, డీ సీ ఈ బీ, గుంటూరు వారు పేర్కొన్నారు.

# "ఏఐ" ని ద్వంధ ప్రయోజనాలకు వాడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** ప్రజల గౌరవ మర్యాదలకు భంగం కలగకుండా "ఏఐ" మావనాళి ఉమ్మడి ప్రయోజనాల కోసం భద్రంగా విశ్వసనీయంగా ఉపయోగించాలని ఈ దిశగా చర్యలు తీసుకోవడంపై ఢిల్లీలో జరిగే "ఏఐ" అంతర్జాతీయ శిఖరాగ్ర సభ దృష్టిపెట్టాలని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం విజ్ఞప్తి చేసింది.సంస్థ కార్యాలయంలో "ఏఐ-ప్రజాహితం" అన్న అంశంపై చర్చ జరిగింది.చర్చలో సీమాంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి,విశ్లేషకులు సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివమ్ మాట్లాడుతూ ఏఐతో సమాచారానికి వాస్తవ కంటెంట్కు మధ్యతేడా తగ్గిపోవడం పలు సమస్యలకు కారణమవుతుందన్నారు. సమావేశంలో విశ్రాంత ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు, ఎల్.మురళీకృష్ణ ,కృష్ణారావు,తదితరులు ప్రసంగించారు.

# బ్రూనో వంటి ధీరోదాత్త సత్యాన్వేషకుని బలిదానం యువతకు స్ఫూర్తినివ్వాలి

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** విజ్ఞానశాస్త్రం విశ్వాసాలతో పోరాడుతూనే ఉంటుందని,సోక్రటీస్,బ్రూనో,గెలిలీయో,కందుకూరి వీరేశలింగం, రాజారామ్మోహన్రాయ్ వంటి పోరాటయోధుల్ని తయారు చేసుకుంటూనే ఉంటుందని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సత్యాన్వేషణ దినం కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయ పడ్డారు.అవగాహన సంస్థ కార్యాలయంలో ప్రముఖ శాస్త్రవేత్త బ్రూనో లాంటి సత్యాన్వేషకుడి నుండి స్ఫూర్తి పొందుదాం అన్న అంశంపై కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో సత్యాన్వేషణ మండలి నాయకులు పి.భావన్నారాయణ మాట్లాడుతూ సత్యంకోసం ప్రాణాలర్పించిన ఇటలీ శాస్త్రవేత్త గ్వియార్డినో బ్రూనో ని నేడు ప్రపంచమంతా స్మరించుకుంటుందని నిరూపితమయిందన్నారు.బ్రూనో సజీవదహనం అవుతూ కూడా సత్యం ఎల్లప్పటికీ శాశ్వతమైందని,విశ్వం గురించి త్వరలో ప్రజలు తెలుసుకుంటారని ప్రకటిస్తూ మరణించారన్నారు.విశ్లేషకులు ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ బ్రూనో సజీవ దహనం తర్వాత 30సంవత్సరాలకు పలువురు మేధావులు జరిగిన తప్పుని గ్రహించి ఆయన స్మారకార్థం ఒక స్థూపాన్ని ఆయన్ను దహనం చేసిన ప్రాంతంలోనే నిర్మించారన్నారు.కార్యక్రమంలో సత్యాన్వేషి నాయుడు కృష్ణారావు,తదితరులు ప్రసంగించారు.

# బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**గుంటూరు విద్య ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** దళిత విద్యార్థిని జి వర్షిణి మృతికి బాధ్యుల ను అరెస్ట్ కు చర్య తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గౌర్నర్ కి పిర్యాదు చేయడం జరిగిందని దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇటీకాల గణేష్ తెలిపారు.వర్షిణి తల్లి జి మాలతీ, మరియు కుటుంబ సభ్యులతో రాజ్ భవన్ పెషికి ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఇటీకాల గణేష్ పలు అంశాలను తెలియజేస్తూ జనవరి 8 తేదీన సికింద్రాబాద్ మారేడు పల్లి లో ని డాక్టర్,ఎం ఆర్, ఎం



ఆర్ బాలికల కళాశాలలో చదువుతున్న వర్షిణి పట్ల ఆ కళాశాలకు చెందిన టీచర్స్ డా, మధుర హిమబిందు, శ్రీ లక్ష్మి. ప్రిన్సిపాల్ డీ నాగరాణి చేసిన మానసిక ఒత్తిడి కుల వివక్షత చర్యలు మూలంగానే వర్షిణి మృతి చెందింది అన్నారు, తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ కమిషనర్ గాని ఆర్జెడి, డిఐఈఓ ,గాని ఎటువంటి చర్యలు తీసుకోలేదని, కళాశాలలో ఘటన జరిగిన సీసీ ఫుటేజ్ ఆధారాలు లేకుండా కళాశాల ప్రిన్సిపాల్ డీ, నాగరాణి ప్రయత్తిస్తున్నారు అని ఆరోపించారు. ఈ కేసు లో మారేడు పల్లి పోలీస్ లు సక్రమంగా విచారణ చేయకుండా అదంతారంగా ఈ కేసు ను మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ కు ఎందుకు బదిలీ చేసారు అని అడిగారు ఈ కేసు పై తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీ, నగర పోలీస్ కమీషనర్ ,ఇంటర్మీడియట్ బోర్డు కమీషనర్లకు, రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ కు పిర్యాదు చేసిన రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాకపోవడం దళితుల పట్ల కుల వివక్షతేనాని అన్నారు. ఈ కేసు ను గవర్నర్ వారి దృష్టికి తీసుకొచ్చాం అన్నారు .దళిత విద్యార్థి ని మృతుకి బాధ్యులు అయినా వారిని వాలా విధుల నుండి డిస్మిస్ చేయాలనీ అలాగే, వారిని తక్షణమే అరెస్ట్ చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వం ని ఇటీకాల గణేష్ డిమాండ్ చేసారు. వర్షిణి కి న్యాయం జరిగేంతవరకు డి బి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం అని తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇటీకాల గణేష్ ప్రకటించారు. .ఈ కార్యక్రమం లో హై కోర్ట్ అడ్వాకేట్ పి, మోహన్ రావు, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఎటువంటి ఇబ్బంది పడకుండా

# ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### నగర కమిషనర్ కే మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 18, (ప్రభాతవార్త) :** రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని గుంటూరు నగరంలో ముస్లిం సోదరులు ఎటువంటి ఇబ్బంది పడకుండా అన్ని మసీదుల వద్ద ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసంలో నగరంలో తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై ఇంజనీరింగ్ విభాగం, ప్రజారోగ్య విభాగం అధికారులతో బుధవారం తన శాంపుల్లో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని మసీదులు, ఈద్గాల వద్ద పరిసర ప్రాంతాలలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, రంజాన్ నెలలో వ్యర్థాల సేకరణ కోసం అదనపు సిబ్బందిని కేటాయించి ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని



ఆదేశించారు. మురుగు కాలువలను శుభ్రం చేయడంతో పాటు రోడ్లను శుభ్రం చేసి సున్నం, బ్లీచింగ్ చల్లించాలని సూచించారు. యాంటీ లార్వా ఆపరేషన్ ముమ్మరం చేయించాలని, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిచారించాలని ఆదేశించారు. రంజాన్ సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన హలీం సెంటర్లకు తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ ఇవ్వాలని, హలీం పాయింట్ల వద్ద వర్థాలను కమర్షియల్ ఏజెన్సీల ద్వారానే తరలించేలా దృష్టి సారించాలన్నారు. హలీం తయారీలో, ఆహార నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడే విషయం లేదని శానిటరీ సూపర్వైజర్లకు ఆదేశాలు జారీ చేశారు. మసీదులకు వెళ్లే రహదారులలో వీధి దీపాలు వెలిగేలా ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ఎటువంటి మరమ్మతులు ఉన్న తక్షణమే చేయించాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం ఓహెచ్ డాక్టర్ శాంతి కళ, ఎస్ ఈ వెంకటేశ్వరరావు, వి ఏ ఎస్ డాక్టర్ నాగేశ్వరరావు, బయాలజిస్ట్ శేషయ్య, ఈఈ లు, ఎస్ఎస్ లు తదితరులు పాల్గొన్నారు...

**జనన, మరణాలు జరిగిన 21 రోజుల లోపు దరఖాస్తు చేస్తే ఉచితం : కమిషనర్ :** జనన, మరణాలు జరిగిన 21 రోజుల లోపు ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించాలని, ఆ తర్వాత దరఖాస్తుకి నమోదు చేస్తే నిర్దేశిత నగదు చెల్లించాల్సి ఉంటుందని కమిషనర్ కే మయూర్ అశోక్ వెల్లడించారు. దీనికి సంబంధించి ప్రభుత్వం జీవో నెంబర్ 28 ద్వారా నూతన మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. 21 రోజుల లోపు ఉచితం అని, ఆ తర్వాత 30 రోజుల్లోపు అయితే రూ. 25 చెల్లించాలని, సంవత్సరం లోపు నమోదు చేయాల్సి వస్తే రూ. 250 తో పాటుగా జిల్లా జనన, మరణ రిజిస్టర్ అనుమతి పొందాల్సి ఉంటుంది అన్నారు. సంవత్సరం తర్వాత నమోదు చేయాల్సి వస్తే జిల్లా మెజిస్ట్రేట్ లేదంటే ఆర్డీఓ ద్వారా రాతపూర్వక అనుమతితోపాటు రూ. 500 అపరాధ రుసుము చెల్లించి మాత్రమే ధ్రువీకరణ పత్రం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా బిడ్డ పుట్టిన రోజు నుంచి సంవత్సరంలోపు ఆ బిడ్డకు పేరు నమోదు చేసుకునే అవకాశం ఉచితంగా కల్పించడం జరిగిందన్నారు. ఏడాది తర్వాత అయితే రూ. 250 అపరాధ రుసుము చెల్లిస్తే పేరు నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. నగర ప్రజలు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## డిజిటల్ సామర్థ్యాలతో మెరుగైన ఫలితాలు : ఆచార్య కె.మధుమూర్తి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ వినియోగం పెరుగుతుందని దానిని అందిపుచ్చుకునే క్రమంలో నేటి తరానికి డిజిటల్ సామర్థ్యాలు ఎంతగానో అవసరమని ఏపి




ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి అన్నారు. ఏఎన్యులో బుధవారం ఉన్నత విద్యామండలి క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ ఆధ్వర్యంలో ఇన్ఫ్లిబ్‌నెట్ సేవలపై ప్రత్యేక దృష్టితో వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ అంశాలపై రాష్ట్రస్థాయి ఒక్క రోజు వర్క్‌షాపు జరిగింది. ఈ వర్క్‌షాప్‌లో రాష్ట్రంలోని యూనివర్సిటీలు, స్వయం ప్రతిపత్తి కలిగిన కళాశాలల ప్రతినిధులు పాల్గొన్నారు. వారిని ఉద్దేశించి ఆచార్య మధుమూర్తి మాట్లాడుతూ ఈ రీసోర్సెస్‌లకు విస్తృత ప్రాచ్యురం వల్ల పరిశోధనల నాణ్యత పెరుగుతుందన్నారు. అలాగే సమర్థ్ ద్వారా అడ్మిషన్లు, పరీక్షలు, ఫీజులు, అకడమిక్, పరిపాలనా ప్రక్రియలు డిజిటల్‌గా వేగవంతంగా పారదర్శకంగా నిర్వహించే వీలుకలుగుతుందన్నారు. ఇటువంటి జాతీయస్థాయి ఫ్లాట్‌ఫారమ్‌లు రాష్ట్ర ఉన్నత విద్యా సంస్థలకు భవిష్యత్‌కు అనుగుణమైన డిజిటల్ సామర్థ్యాలు అందిస్తాయన్నారు. ఏఎన్యు వీసి ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ వర్సిటీలు డిజిటల్ గవర్నెన్స్ దిశగా ముందుకు వెళ్ళేందుకు ఇటువంటి కార్యక్రమాలు మార్గనిర్దేశంగా ఉంటాయన్నారు. ఈ వర్క్‌షాప్‌లు వైస్‌చైర్మన్‌లు ఆచార్య రత్నషీలామణి, ఆచార్య విజయభాస్కర్, ఉన్నత విద్యామండలి ప్రిన్సిపాల్ డా.పి.అనిల్‌కుమార్, అకడమిక్ ఆఫీసర్ జి.డి. రాజేందర్, ఆచార్య జి.రోశయ్య, బి.యెల్లారెడ్డి, ఏఎన్యు అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు

**గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 18, (ప్రభాతవార్త) :** గుంటూరు నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వల్ల నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ ఆదేశించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని





హెచ్చరికలు జారీ చేశారు. బుధవారం కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం మందిరంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కాంట్రాక్టర్లతో కమిషనర్ నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తొలుత కాంట్రాక్టర్ల సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకుని త్వరలో సమస్య పరిష్కరిస్తామని వెల్లడించారు. నగరంలో వార్డుల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులపై స్థానిక ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు వెల్లడించారు. కొంతమంది కాంట్రాక్టర్లు పనులు అసంతృప్తిగా చేస్తున్నారని, మెటీరియల్ వ్యర్థాలను నిరక్ష్యంగా రోడ్డుపై పడేసినట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని, అదేవిధంగా కార్పొరేషన్ అధికారులు పనుల ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. పనులకు సంబంధించి పూర్తయిన వెంటనే నిధి పోర్టల్ లో బిల్లుల చెల్లింపుకు అప్లోడ్ చేసేందుకు ఇబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. అత్యవసర పనుల మినహా వర్కర్ లేకుండా ఏ పనులు ప్రారంభించవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ ఈ వెంకటేశ్వరరావు, ఆ విభాగం అధికారులు, జిఎంసి కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల తీరు బాధాకరం : టిఎన్ఎస్ఎఫ్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:** ఏఎన్యులో కొందరు అధికారుల తీరు బాధాకరంగా ఉందని టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. బుధవారం విద్యార్థి సంఘం నాయకులు వీసి ఆచార్య కె.గంగాధరరావును కలిసి పలు అంశాలపై వినతిపత్రం అందించారు. ఏఎన్యులో ఉన్న డాక్టర్ వైఎస్ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంటనీరింగ్ అండ్ టెక్నాలజీ పేరు మార్చాలని కోరారు. వర్సిటీలో వివిధ



టెండర్లపై పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని కోరారు. గతంలో ఆయా కాంట్రాక్టర్‌లు చేసిన పనుల్లో నాణ్యత లేదని, ఇప్పటి అధికారులు కూడా ఆ కాంట్రాక్టర్‌లకు మళ్ళీ వివిధ పనులు అప్పగించడం బాధాకరమన్నారు. వెంటనే ఆయా కాంట్రాక్టర్‌లకు కకేటాయించిన టెండర్‌లు రద్దుచేయాలని డిమాండ్ చేశారు. వెంటనే పారదర్శకంగా ,నాణ్యతతో పనులు చేసే కాంట్రాక్టర్‌లకు టెండర్లు అప్పగించాలని కోరారు. లేని పక్షంలో ప్రభుత్వం దృష్టికి ఈ విషయాలను తీసుకెల్తామన్నారు. ఈ సందర్భంలో అధ్యక్షుడు హేమంత్‌కుమార్, తెలుగు నాడు విద్యార్థి విభాగం నాయకులు యశ్వంత్, శిరీష్‌మోహన్, రాకేష్, విజయ్, ఉపేంద్ర, అనిల్‌రెడ్డి, పూర్ణ ఉన్నారు.

## పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:** ఏఎన్యు పరిధిలో పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలు ఉమ్మడి గుంటూరు జిల్లాలో 17, ప్రకాశం జిల్లాలో 1, ఏఎన్యు క్యాంప్‌లో మరొకటి కలిపి 19 కేంద్రాలలో జరుగుతున్నాయని కోఆర్డినేటర్ ఆచార్య మన్నవ సుబ్బారావు తెలిపారు. వీటితో పాటు ఎల్ఎల్ఎం, బిఏ ఎల్ఎల్‌బి, ఎంయిడి పరీక్షలు



జరుగుతు న్నాయన్నారు. పరీక్షల నిర్వహణకు స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## 20న అవగాహనలో హాస్యవల్లరి

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 15సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న హాస్యవల్లరి-నవ్వునవ్వించు కార్యక్రమం ఫిబ్రవరి 20వ తేది శుక్రవారం సాయంత్రం 6గంటలకు సంస్థ కార్యాలయంలో జరుగుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.జోక్స్,కామెడీ స్కిట్స్,హాస్య,వ్యంగ్య కవితలు, పాటలు పారడీసాంగ్స్ తదితరాలతో హాస్యప్రియులు హాజరైన వారిని అలరిస్తారన్నారు.హాస్యప్రియులు కె.ఎస్.ప్రసాద్,బండి జమదగ్ని, వి.వి.రావ్‌లు కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారన్నారు.హాస్యవల్లరిలో దర్శకుడు,నటుడు,ప్రయోక్త,కె.విజయ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటార న్నారు.తమ హాస్యంతో అందర్ని నవ్వించాలని భావించేవారందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## తెలుగులో కోర్టు తీర్పు ఇచ్చిన జడ్జి



**కొల్లిపర,పిబ్రవరి 18 ప్రభాతవార్త:** తెనాలి రెండ అదనపు సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి పి.రాజశేఖర్ బుధవారం తెలుగులో తీర్పు వెలువరించారు.క్రైం నెంబరు 197-2021 కొల్లిపర పోలీస్‌స్టేషన్‌లోని సీసీ నెంబరు 91-2022 కేసుపై తీర్పు నిచ్చారు .సామాన్యు లకు సైతం అర్థం కావాలనే ఆలోచనతో మాతృభాషలో ఈ తీర్పు ఇవ్వటం పట్ల పలువురు కక్షిదారులు సంతోషం వ్యక్తం చేసారు.

## పిఎసిఎస్ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా, నిరవదిక సమ్మె

**కంచికచర్ల ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** పోరాడి తీరుతాం..సాధించి తీరుతాం.. అనే నినాదాలతో హోరెత్తించిన ఉద్యోగ సంఘాలు, రాష్ట్ర సహకార సంఘాల కమీషన్ అహ్మద్ బాబు ఉద్యోగ సిబ్బందికి వ్యతిరేకంగా ఇచ్చి జీవోకి నిరసనగా కంచికచర్ల సహకార కేంద్ర బ్యాంకు ఎదుట ధర్నాను నిర్వహించి నిరవదిక సమ్మెకు దిగిన నందిగామ, జగ్గయ్యపేట



నియోజకవర్గలలోని పిఏసిఎస్ ఉద్యోగులు..దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ ఈరోజు నుండి నిరవదిక సమ్మెకు దిగిన సహకార సంఘాల ఉద్యోగులు నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గంలోని ఏడు జిల్లా సహకార బ్యాంకుల బ్రాంచ్‌ల 62 సహకార సంఘాల సిబ్బంది మొత్తం ఈ నివేదిక సమ్మెలో పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులూ...విజయీభవ..!

## జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా



**గుంటూరు ఫిబ్రవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి :** "ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజేతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆకాక్షించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 23వ తేదీ నుండి ప్రారంభం కానున్న దృష్ట్యా బుధవారం ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడారు. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 24వ తేదీ వరకు జరుగుతాయని.. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఉంటాయని అన్నారు. జిల్లాలో 87 కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మొత్తం 68,898 మంది విద్యార్థులు హాజరు అవుతున్నారని తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు టాపర్స్ గా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఆత్మస్థైర్యంతో ఉండాలని ఇప్పటి వరకు చదివిన సబ్జెక్టులను క్షుణ్ణంగా పునఃశ్చరణ చేయాలని సూచించారు. ఎటువంటి భయాందోళనలకు గురికావలసిన అవసరం లేదని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ప్రశాంతంగా పరీక్షలు రాసినప్పుడు మాత్రమే పూర్తి స్థాయిలో పరీక్షలు చక్కగా రాయగలమని అన్నారు. ఈ రెండు రోజులు మరింత ప్రశాంతత పొందాలని చెప్పార. భవిష్యత్తుకు ఇంటర్మీడియట్ పరీక్షలు అత్యంత కీలకమని సూచించారు. ఈ పరీక్షలు ఉన్నత స్థాయి విద్యా ఉద్యోగ అవకాశాలకు పునాది వంటిదని గ్రహించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ అనంతరం జాతీయ, రాష్ట్ర స్థాయి పరీక్షలు అనేకం ఉన్నాయని వాటిలోనూ పోటీ పడాలని సూచించారు. భవిష్యత్తుకు పునాది వేసే ఈ పరీక్షలను ఎట్టి పరిస్థితుల్లోనూ అశద్ధ చేయవద్దని అత్యుత్తమ మార్కులు సాధించుటకు కృషి చేయాలని చెప్పారు.వసతి గృహాల్లో ఉండి చదివిన అనేకమంది విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత పదవుల్లో ఉన్నారని, వసతి గృహ విద్యార్థులు ఎవరికి తీసిపోరని నమ్మకం ఉందని అన్నారు.

## క్రిమినల్ కేసుల విచారణను వేగవంతం చేయాలి : ఎస్పీ

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి18,ప్రభాతవార్త:**గుంటూరు జిల్లా పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన క్రిమినల్ కేసుల విచారణను వేగవంతం చేసి, చట్టపరమైన గడువులోపు (60/90 రోజుల్లో) చార్జ్‌షీట్లు న్యాయస్థానంలో దాఖలు చేయాలని ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు.జిల్లా పోలీసు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దర్యాప్తులు పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షించారు.విచారణలో ఎటువంటి ఆలస్యం జరగకుండా సంబంధిత ఎస్.డి.పి.ఓలు / డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్లు,విచారణ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.విచారణ పర్యవేక్ష60నుంచి90 రోజుల విచారణలో ఉన్న కేసులను ఎస్.డి.పి.ఓ/ డిఎస్పీలు సమగ్రంగా పర్యవేక్షించాలి.గుర్తుతెలియని నేరస్థుల కేసులను తగ్గించడానికి ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలి.60 నుండి90 రోజులు దాటిన కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే అభియోగ పత్రాలు న్యాయస్థానంలో దాఖలు చేయాలి.గడువు సమీపిస్తున్న కేసులపై రోజువారీ సమీక్ష నిర్వహించాలి.సాక్ష్యాధారాల సేకరణను వేగవంతం చేసి, ఫోరెన్సిక్ నివేదికలు,మెడికల్ రిపోర్టులు సమయానికి పొందాలి. నమోదైన అన్ని కేసుల్లో (పాత కేసులు సహా) ఈసాక్ష్య గుర్తింపు సంఖ్యలు సృష్టించాలి.ఆస్తి నేరాల నివారణకు ప్రత్యేక చర్యలు ముఖ్య కూడళ్లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.దాతలు, దుకాణ యజమానులు, ప్రముఖులను ప్రోత్సహించి మారుమూల ప్రాంతాల్లో కూడా కెమెరాలు ఏర్పాటు చేయించాలి. కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేసి, స్థానిక స్వచ్ఛంద సేవకులు,సామాజిక కార్యకర్తల భాగస్వామ్యాన్ని పెంచాలి.నేర ప్రభావిత



ప్రాంతాల్లో రాత్రి బీట్లు మరింతగా బలోపేతం చేయాలి.రాబోయే లోక్ అదాలత్ కేసులపై దృష్టి సారించి గుర్తుతెలియని కేసులను పరిష్కరించాలి. అన్ని రౌడీ షీటర్లపై బౌండ్ ఓవర్ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలి.చట్టంలో నిర్దేశించిన గడువులోపు చార్జ్‌షీట్లు దాఖలు చేయడం ద్వారా నిందితులకు బెయిల్ లభించే అవకాశాలను తగ్గించవచ్చని, అలాగే బాధితులకు వేగవంతమైన న్యాయం అందించవచ్చని ఎస్పీ తెలిపారు.జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని అన్ని పోలీస్ అధికారులను ఆదేశించారు.

## వందేమాతరం గీతంలో నూతనంగా చేర్చిన ఆరు చరణాలు అలాపించాలనే జీవోపై క్రైస్తవ సమాజం అభ్యంతరం

**విజయవాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం వందేమాతరం గీతంలో నూతనంగా చేర్చిన ఆరు చరణాలు అలాపించాలని జి.వో విడుదల




చేయటం క్రైస్తవ సమాజం అభ్యంతరం వ్యక్తం చేస్తుందని, వెంటనే వాటిని ఉపసంహరించాలని ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ లీడర్స్ ఫోరం స్టేట్ ఛైర్మన్ ఆలివర్రాయి డిమాండ్ చేశారు. ఎపిసిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం విజయ వాడలో విలేఖరుల సమావేంలో ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్ వందేమాతరం గీతలో రెండు చరణాలు ఆలపించాలని ఆనాడు స్పష్టం చేయటం ఇచ్చారన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఇటీవల జాతీయగీతం వందేమాతరంలో మరల 4 చరణాలు నూతనంగా చేర్చి మొత్తం ఆరు చరణాలు ఆలపించాలని జి.వో. విడుదల చేయటం క్రైస్తవ విశ్వాసాలు, మనోభావాలు దెబ్బతీసే విధంగా వున్నాయన్నారు. కొత్తగా వందేమాతరంలో చేర్చిన చరణాలు అందరూ ఆలపించాలని ఒత్తిడి తీసుకురాకూడదని ఎవరికి ఇష్టమైతే వారు ఆలాపించవచ్చని, ఖచ్చితంగా అది నిబంధన కాదని గతంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన సంగతిని గుర్తుచేశారు. సమావేశంలో ఎపిసిఎల్ఎఫ్ సెక్రటరీ రెవ. పాస్టర్ అరుల్ అరుసు , ఎపిసిఎల్ఎఫ్ స్టేట్ చర్చిస్ కోఆర్డినేటర్ రెవ. జ్యోతి ఆనంద్, గేటర్ విజయవాడ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ రెవ. ఎస్. జయకుమార్ బాబు, స్వర్ణదీపిక ఎడిటర్ రెవ. బెల్లంకొండ శివాజీరాజు, ఎఫ్ఎఫ్సిఐ నేషనల్ ప్రెసిడెంట్ పీటర్ పుట్టా, ఎపిసిఎల్ఎఫ్ కృష్ణాజిల్లా కోఆర్డినేటర్ రెవ. బి. రవిప్రకాష్, బాప్టిస్ట్ చర్చి, ఎపిసిఎల్ఎఫ్ స్టేట్ కో ఆర్డినేటర్ సన్నీ జేమ్స్, రెవ. గూటమ్ రిక్కీ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థలో సుప్రజ్ఞ 2కె 26 జాతీయస్థాయి టెక్నోఫెస్ట్

**పెనమలూరు ఫిబ్రవరి18,ప్రభాతవార్త :** కానూరు సిద్ధార్థ యూనివర్సిటీలో సుప్రజ్ఞ2కె26 అనే రెండురోజుల జాతీయస్థాయి టెక్నోకల్చరల్ ఫెస్ట్‌ను ఈ నెల 20,21 తేదీలలో నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ ప్రోవైస్ ఛాన్సలర్ ఏ.వి.రత్నప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాంస్కృతిక నైపుణ్యాన్ని సాంస్కృతిక సృజనాత్మకతతో మేళవిస్తూ, నూతన ఆలోచనలు,సమస్య



పరిష్కార నైపుణ్యాలు,కళాత్మక ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఫెస్ట్ ముఖ్యఉద్దేశ్యమని తెలిపారు.సుప్రజ్ఞ2కె26 విశ్వవిద్యాలయానికి చెందిన వివిధ స్కూల్స్ విభాగాల ఆధ్వర్యంలో సుమారు 50సాంకేతిక,సాంస్కృతిక కార్యక్రమ పోటీలు నిర్వహించబడతాయి.ఈ ఫెస్ట్‌కు దేశవ్యాప్తంగా 3000మంది విద్యార్థులు పాల్గొననున్నారని తెలిపారు.ఇది యువప్రతిభకు జాతీయస్థాయిలో ఒక వేదికకానుందని తెలిపారు.ఈ పోటీలలో విజేతలయిన విద్యార్థులకు రూ.10లక్షల విలువైన బహుమతులు అందజేయనున్నామని తెలిపారు. అనంతరం ఫెస్ట్ సంబంధిత పోస్టర్‌ను విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ బి.పాండురంగారావు,కన్వీనర్ వి.మల్లిఖార్జున, విభాగాధిపతులు పాల్గొన్నారు.

## ఎంపీ, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపిన బొందలపాడి రామకృష్ణ

**నందిగామ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల



సౌమ్య విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ సహాయ సహకారాలతో 16వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో అడిషనల్ గవర్న మెంట్ ప్లీడర్‌గా నియమి తులైన బొండాల బొందల పాటి రామకృష్ణ మర్యాద పూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ శాసనస భ్యురాలు తంగిరాల సౌమ్య కలిసి శాలువాతో సత్కరించి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ కరీముల్లా నారాయణ రావు చాపల రామకృష్ణ ఏచూరి రాము కత్తురాజు శ్రీనివాసచారి సయ్యద్ అసీం భాష పాల్గొన్నారు.

## ఐకమత్యంగా ఉండండి సంఘాలు అభివృద్ధి చేసుకోండి : ఏపిఎం

**కొల్లిపర,పిబ్రవరి 18, ప్రభాతవార్త:** స్వయం సహాయక సంఘాల సభ్యులు ఐకమత్యంగా ఉంటే సంఘాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఏపిఎం సుబ్బారావు అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర స్త్రీశక్తిభవనంలో గ్రామ సంఘాల సభ్యులతో జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ద్వాక్రా మహిళలు జీవన ప్రమాణాలు మెరుగుపర్చాలన్నదే ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుందన్నారు.ఏపిఎం జోషిబాబు మాట్లాడుతూ ద్వాక్రా మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సక్రమంగా సద్వినియోగించుకోవాలన్నారు.

## కమిషనర్ ధ్యానచంద్రను సన్మానించిన ఏపీ ఎన్జీఓస్

**విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** మంత్రి లోకేష్ పెట్టిన మెగా డిఎస్‌సిలో జాబ్స్ సాధించిన 31 మంది సచివాల ఉద్యోగుల



విషయంలో వారి సర్వీసు పోకుండా, వారికి రిలీవ్ ఆర్డర్స్ ఇప్పించినందుకు ఎన్టీఆర్ జిల్లా ఏపీ ఎన్జీఓస్ తరపున కమీషనర్ ధ్యానచంద్రకు అభినందనలు తెలిపారు. మార్చిలో జరిగే జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 4,5 తేదీలలోజరిగే ఆటల పోటీలను జరుపుకోడానికి, ఇందిరాగాంధీ స్టేడియం,దండమూడి రాజగోపాల్ ఇండోర్ స్టేడియంకు పర్మిషన్ ఇచ్చినందుకు గాను ఆయనకు రాష్ట్ర మహిళా సంఘం తరపున అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్ర సంఘ డెయిరీని జిల్లా,విజయవాడ సిటీ కార్యవర్గ సభ్యులు అందచేశారు.

## సైడ్ కాల్వల్లో పూడికలు,సిల్ట్ ఖచ్చితంగా తొలగించాలి : కమిషనర్

**విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** సైడ్ కాల్వల్లో పూడికలు,సిల్ట్ ఖచ్చితంగా తొలగించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఆయన మధురానగర్, దేవీనగర్,బిఆర్‌టిఎస్ రోడ్,సింగ్‌నగర్ ,కొత్త రాజరాజేశ్వరీపేట ప్రాంతాలను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో డీ సిల్టింగ్ పనులు నిరంతరాయంగా జరుగుతుండాల



న్నారు. కొత్త రాజరాజేశ్వరీపేటలో నిర్మాణ దశలో ఉన్న అవుట్‌ఫాల్ డ్రైన్‌ను ఆయన పరిశీలించారు. నిర్మాణ పనులకను త్వరగా పూర్తి చేసి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మధునానగర్ లోని రైల్వే అండర్ బ్రిడ్జి పనులను పరిశీలించి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అజిత్‌సింగ్‌నగర్‌లో ఉన్న అన్నా క్యాంటీన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా చూసుకోవాలని,పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు.

## వాలంటైన్స్ డేకి అమెజాన్‌పై కొనుగోళ్లు

**విజయవాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** వాలంటైన్స్ డే కోసం ప్రీమియం వ్యక్తిగత బహుమతులను కొనుగోలు చేయడానికి కస్టమర్లు కూర్చిన ఎంపికలు, ఏ ఐ పవర్డ్ సాధనాలు అత్యంత వేగవంతమైన డెలివరీలను ఉపయోగించారని అమెజాన్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. చాక్లెట్లు, తాజా పూలు, జ్యువలరీ, ఫ్రాగ్రెన్సెస్, బ్యూటీ, ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్ బహుమతి కార్డ్స్ సహా విస్తృత శ్రేణిల్లో వేగవంతమైన డెలివరీ ఎంపికలతో కొనుగోళ్లు చేసారన్నారు.

